

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 307 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 04, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# సుప్రీం తీర్పుకు.. శిరస్సు వంచాల్సిందే !

గర్జించిన సీజే గవాయ్....

షెడ్యూల్ కులాలకు రక్షణ కల్పించిన సీజే.

దేశంలో పెరిగిపోతున్న లక్షల దాడులు.

అహంకారపు ఆధిపత్యమే షెడ్యూల్ కులాలను అణిచివేస్తుంది.

భారతదేశంలో ఉన్న కులపిచ్చి ప్రపంచంలో ఎక్కడా లేదు.

ఎస్సీ ఎస్టీ చట్టాలను నీరుగారిచినప్పుడు దేశం మొత్తం అట్టుడికింది.

హక్కుల సాధనకు రాజకీయాలతో పనిలేదు పోరాటాలే పూర్తి బరాన్నిస్తాయి.

భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉంది.

భారత రాజకీయ వ్యవస్థ ప్రజల్ని అతి ప్రమాదంలోనికి తోస్తుంది.

కాలాన్ని చెల్లుబాటు చేస్తూ కుట్రలు పన్నే రాజకీయాలు ఆడుతున్నారు.

దేశం మొత్తం మత పిచ్చోళ్లను తయారు చేస్తున్నారు.

దైవభక్తికి కుల పిచ్చిని జోడించి ఆధిపత్యం చెలాయిస్తున్నారు.

డాక్టర్ బరిగెల శివ




**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయం పట్ల భారతదేశంలోని షెడ్యూల్ కులాలకు సంబంధించిన వర్గీయులకు ఊహించని న్యాయం జరగబోతుందని డాక్టర్ బరిగెల శివ గర్వపడ్డారు.దేశంలో మత ఉన్మాదుల సంఖ్య కోట్లల్లో పెరిగిపోతుందని దానికి కారణం రాజకీయ నాయకు లేనని తెలిపారు.గతంలో షెడ్యూల్ కులాలకు సంబంధించిన ఎస్సీ ఎస్టీ చట్టాలను కేంద్ర ప్రభుత్వం సుప్రీం ధర్మాసనం సవరించగా దేశవ్యాప్తంగా జరిగిన విధ్వంసకరమైన పోరాటాలను తట్టుకోలేక తక్షణమే తీర్పును వెనక్కి తీసుకొని ఎస్సీ ఎస్టీ చట్టాలను బలపరుస్తూ తీర్పును అమలు చేయడం దానిలో భాగంగా ఉత్తర భారత దేశ రాష్ట్రాల్లో ఎస్సీ ఎస్టీ చట్టాలు బలోపేతానికి చేయబడిన పోరాటాల్లో 11 మంది ఎస్సీ ఎస్టీ కులస్తులు - మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సీఎం రేవంత్

స్వాగతం పలికిన నేతలు...జమ్మి పూజలో పాల్గొన్న సిఎం



దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డపల్లికి హెలికాప్టర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికి.. ఆయనపై పూల వర్షం కురిపించారు. అనంతరం ఆ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. - నాగర్ కర్నూల్, జై భీమ్ న్యూస్

7

## బాపూఘాట్ వద్ద గాంధీజయంతి వేడుకలు

### నివాళి అర్పించిన గవర్నర్, సిఎం తదితరులు

**హైదరాబాద్,అక్టోబర్ 3(జై భీమ్ న్యూస్):**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లంగర్ హౌస్ లోని బాపూఘాట్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించిన వారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బాపూఘాట్ వద్ద సర్వమత ప్రార్థనల్లో గవర్నర్ పాల్గొన్నారు. దసరా రోజు కూడా కావడంతో గవర్నర్ తదితరులు పాల్గొని శుభకాంక్షలు తెలిపారు.



## సిఎం బందోబస్తుకు వెలుతుండగా డిఎస్పీకి ప్రమాదం

**జడ్చర్ల,అక్టోబర్ 3(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బందోబస్తుకు వెళ్తుండగా మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో డీఎస్పీ స్వల్ప గాయాలతో బయటపడగా.. ఆయన డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. జడ్చర్ల మండలం గంగాపూర్ సమీపంలో డీఎస్పీ వాహనాన్ని లారీ ఢీకొట్టింది. దీంతో, పోలీస్ వాహనంలో ప్రయాణిస్తున్న డీఎస్పీ, డ్రైవర్ గాయపడ్డారు. ఈ ఘటనలో పోలీసు వాహనం ధ్వంసమైంది. జడ్జర్ల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డీఎస్పీని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పరామర్శించారు. తీవ్ర గాయాలపాలైన కానిస్టేబుల్ ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు.

## అమ్మవారి శక్తి ఆదర్శం

2

నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి

తొమ్మిది రోజుల పూజలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి

అమ్మవారి ఆశీర్వాదంతో యువత సమాజాన్ని ప్రభావితం చేయాలి



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# సుప్రీం తీర్పుకు శిరస్సు వంచాల్సిందే

మొదటి పేజీ తరువాయి

వీరమరణం పొందినారు అని తెలిపారు.ఎస్సీ ఎస్టీలను చిన్నచూపు చూస్తూ అవమాన పరుస్తూ దూషణలు చేస్తూ బూతులు తిడుతూ దాడులు చేస్తూ సమాజ బహిష్కరణలు చేస్తూ ప్రాంతాల నుండి వెలివేస్తూ మతాల పేర్ల మీద దాడులు నిర్వహిస్తుండడం దేశంలో ఆనవాయితీగా మారిపోయిందని దానిని రాజకీయ పార్టీలు ప్రోత్సహిస్తుండడం బలం చేకూర్చబడినట్లుగా తయారైందని బాధ వ్యక్తం చేశారు.కోట్ల సంఖ్యల్లో ఎస్సీ ఎస్టీల ఓట్లతో లబ్ధి పొందిన ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీలపై దుర్మార్గమైన కుట్రలు పన్నుతుండడం భరించరానిదన్నారు.దేశవ్యాప్తంగా ఉత్తర ప్రదేశ్ ఛత్తీస్గడ్ మధ్యప్రదేశ్ బీహార్ మహారాష్ట్ర ఢిల్లీ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్లలో షెడ్యూల్ కులస్తులపై దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని తెలిపారు.భారతదేశ సంస్కృతిని గౌరవిస్తామని తెలుపుతూనే నిమ్న వర్గస్తులను నిలువునా చీలుస్తున్నారని హెచ్చరించారు.షెడ్యూల్ కులాలను అణిచివేయడానికి మత ఉన్మాదులను తయారు చేస్తున్న రాజకీయ నాయకులు దేశంలో ఉన్న మతసామరస్యపై ఆధిపత్యం చెలాయిస్తూ విచ్ఛిన్నం చేస్తూ రాజకీయ వెసులుబాటు కోసం మతాలని విడగొట్టి కులాలను విడగొట్టి దాడులను ప్రేరేపిస్తూ దేశాన్ని శాంతిభద్రతలకు దూరం చేస్తూ పూర్తిగా విచ్ఛిన్నం చేస్తున్నారని తెలిపారు.తెలుగు రాష్ట్రాలలోనైతే మతాల పిచ్చి

పైచాచికంగా పెరిగిపోయిందని చివరకు షెడ్యూల్ కులస్తులను గ్రామ బహిష్కరణలు ప్రాంతాల బహిష్కరణల చేసే వరకు రాజకీయ నాయకుల ఆశలు ఆశయాలు నెరవేరడం లేదన్నారు.సరిగ్గా ఇలాంటి సందర్భంలోనే భారత దేశ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ ఎస్సీ ఎస్టీ చట్టాలను బలపరుస్తూ బలోపేతం చేస్తూ దేశంలో జరుగుతున్న రాజ్యాంగ విరుద్ధమైన క్రియలను అదుపులోనికి తీసుకొచ్చే విధంగా షెడ్యూల్ కులస్తులకు చట్టపరమైన న్యాయపరమైన రక్షణ కల్పించబడే విధంగా ఎస్సీ ఎస్టీలను తిట్టిన దూషించిన సోషల్ మీడియాలో తప్పుడుగా చిత్రీకరించిన వాట్సప్ గ్రూపులలో అవమానపరిచిన ఫేస్బుక్ ఇన్స్ స్టా లాంటి సోషల్ మీడియాను ఉపయోగిస్తూ రెచ్చగొట్టే విధంగా వ్యతిరేకంగా దుర్వినియోగకరంగా పోస్టులు చేసే వారిపై ఎస్సీ ఎస్టీ చట్టం కింద కేసులు చేసి నేరుగా జైలు పంపించే నిర్ణయాన్ని తీసుకొని దేశవ్యాప్తంగా అమలుపరచడం వల్ల దేశంలో జరుగుతున్న దాడులను పూర్తిగా నిర్మూలించే ఆస్కారం ఉందని అభిప్రాయం వ్యక్తం చేయడంతో పాటు సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా గౌరవిస్తున్నామన్నారు.ప్రభుత్వాలు ప్రజలకు న్యాయం చేయలేని సందర్భాలలో ఉన్నత న్యాయస్థానాలు అత్యున్నత న్యాయస్థానాలు ఇలాంటి నిర్ణయాలను తీసుకొని ప్రజలకు రక్షణగా నిలవడం ఎంతగానో పుణ్యం చేసుకున్న వారవుతారని తెలిపారు.అదేవిధంగా దేశంలో చట్ట విరుద్ధమైన నిర్ణయాలు అమలు జరుగుతున్నాయని రాజ్యాంగ విరుద్ధమైన నిర్ణయాలు అమలు జరుగుతున్నాయని ప్రజాస్వామ్య విరుద్ధమైన నిర్ణయాలు అమలు జరుగుతున్నాయని వాటన్నిటిని ప్రభుత్వాలు వాళ్ల వాళ్ళ పాలనలకు అనుగుణంగా మలుచుకొని ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని చట్టాలను ఖూనీ చేస్తున్నారని అలాంటి వాటిపై కఠినమైన నిర్ణయాలతో కూడిన నూతన చట్టాలను అమలు పరచడం కోసం న్యాయస్థానాలు బాధ్యతలు తీసుకోవాలని కోరారు.దేశవ్యాప్తంగా కొంతమంది ఉన్నత కులస్తులు ఎస్సీ ఎస్టీల కన్న అధ్వానమైన కులాల లబ్ధిని పొందుతున్నారని అందులో ప్రత్యేకంగా ఈడబ్ల్యుఎస్ కోటాను కోటీశ్వరులంతా పేదోల్లమని ఎమ్మార్వోలచే కుల ధ్రువీకరణ పత్రాలను తీసుకుని గ్రూప్1స్థాయి లాంటి ఉద్యోగాలను సునాయాసంగా పొందుకుంటున్నారని తెలిపారు.ఎస్సీలకు రావలసిన ఉద్యోగాలు ఎస్టీలకు రావలసిన ఉద్యోగాలు బీసీలకు రావాల్సిన ఉద్యోగాలు మైనారిటీలకు రావాల్సిన ఉద్యోగాలను చెరపట్టుకుపోవడం ఎంతటి మోసమో ప్రభుత్వాలకు అన్ని తెలిసినప్పటికీ కావాలనే రాజకీయ దుర్వినియోగానికి పాల్పడుతుండడం న్యాయస్థానాలు గమనించాలన్నారు.రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగి రాజకీయ నాయకుల ప్రలోభాలకు ఆశపడి తప్పుడు నిర్ణయాలను అమలులోనికి తెచ్చే విధంగా న్యాయస్థానాలు ప్రయత్నాలు చేసినట్లయితే ప్రజలకు న్యాయస్థానాలపై ఉన్న కాస్తంత నమ్మకం కూడా పోతుందన్నారు.ఒకవైపు జడ్జిల గృహాల్లో నోట్ల కట్టలు కలకలం రేపుతుండగా మరోవైపు న్యాయస్థానాలను ప్రభుత్వాలు మేనేజ్ చేసుకుంటున్నాయని షెడ్యూల్ కులాల ప్రజలకు తెలియవస్తున్న సందర్భాల్లో వాటిపై పోరాటాలు చేస్తూ వాటిని నిలదీస్తూ ప్రభుత్వాలను ఎండగాడుతూ నిక్కార్సైన ఉద్యమాలను చేస్తుండగా ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తనట్టుగా రాజకీయ విలువలను ప్రజాస్వామ్య విలువలను రాజ్యాంగ విలువలను తొక్కేస్తూ సాధారణ ప్రజలకు చెందాల్సిన హక్కులను లాగేసుకుంటూ న్యాయస్థానాలను మోసం చేస్తున్నారన్నారని తెలిపారు.ఇకపై ఎస్సీ ఎస్టీలను దూషిస్తే నాన్బేలబుల్ వారంట్ కేసులతో జైలుకు పంపించే చట్టాలను నిర్ణయించి అమలుపరిచేలా ఉత్తర్వులు మంజూరు చేసిన సుప్రీంకోర్టు సీజే గవాయ్ కు దేశ ప్రజలు రుణపడి ఉండాలని తెలిపారు.భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ హక్కులను రక్షించాలనే సీజే తపనకు దేశ ప్రజలు ధన్యవాదాలు తెలుపాలన్నారు.షెడ్యూల్ కులస్తులను చిన్నచూపు చూసే వాళ్లకు చెంపపెట్టు లాంటి నిర్ణయాన్ని దేశ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అహంకారపు రాజకీయ ఆధిపత్యమే షెడ్యూల్ కులస్తులను అణిచివేస్తుందని దానివల్ల వెనుకబడిన కులస్తులను వెక్కిరిస్తుండడంతోపాటు గ్రామ బహిష్కరణలు చేస్తూ వెలివేస్తున్నారని తెలిపారు.షెడ్యూల్ కులస్తుల ఆడవాళ్ళ ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుండడంతో పాటు విలువలు కూడా లేకుండా చేస్తున్న ప్రభుత్వాలు మతిభ్రమించి మత పిచ్చిని పెంచి పోషిస్తున్నాయన్నారు. మానవత్వంలో భాగమంటూ మానవ మృగాలను తయారు చేస్తూ కుల పిచ్చిని రెచ్చగొడుతున్నది ప్రజా ప్రతినిధులేనని వాళ్లంతా రాజకీయ సన్యాసం తీసుకోక తప్పదని రానున్న కాలంలో రాజకీయంగా ఓటమిపాలు కాక తప్పదని హెచ్చరించారు.తక్కువ కులస్తులపై వేధింపుల పిచ్చి పతాక స్థాయికి చేరిపోయిందని అన్నారు.ఒకవైపు పోలీస్ శాఖలో పోలీస్ అధికారులు షెడ్యూల్ కులాలకు చెందిన ప్రజలపై దుర్భాషలాడిన అవమానపరచిన అసభ్యకరంగా మాట్లాడిన ఉన్నత అధికారులు అలాంటి అధికారులపై కఠినమైన చర్యలు తీసుకుంటుండడంతో పాటు ఏకంగా ఉద్యోగంలో కెళ్ళి సస్పెండ్ చేస్తూ చర్యలు చేపట్టుతుండడం భారత రాజ్యాంగాన్ని భారత న్యాయస్థానాలను గౌరవిస్తూ సాధారణ ప్రజలకు రక్షణ కల్పించడానికి మనస్ఫూర్తిగా అభినందించాలన్నారు.ప్రతి రాజకీయ నాయకునికి అలాంటి ఆలోచన అలాంటి స్వభావం కలిగి ఉంటే బాగుండునని సూచించారు.గ్రామాలను ప్రాంతాలను గుర్తించి వెలివేసే స్థాయికి కుల పిచ్చి తయారైందని కాలాన్ని బట్టి షెడ్యూల్ కులాల చట్టాలను వీగిపోయేలా చేస్తున్న ప్రభుత్వాల ఆగడాలు ఇకపై సాగవున్నారు.గతంలో షెడ్యూల్ కులస్తుల జోలికి రావాలంటేనే గజగజ వణికిపోయేవారని అలాంటిది ప్రభుత్వాలు ఎప్పుడైతే కులాలను మతాలను విచ్ఛిన్నం చేసి రాజకీయాల లబ్ధి కోసం వాడుకుంటున్నాయో వాళ్ల ప్రయోజనార్థం జరుగుతున్న దాడులలో సామాన్యులైన షెడ్యూల్ కులస్తులు తీవ్రంగా నష్టపోతూ ప్రాణాలు చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు.ప్రస్తుత కాలంలో షెడ్యూల్ కులస్తులను బహిరంగంగా దూషిస్తుండటమే కాకుండా సోషల్ మీడియాలలో విరుచుకుపడుతూ బూతులతో చెలరేగుతూ పైశాచిక ఆనందం పొందుతున్న పిచ్చి వెధవలపై కఠినమైన చర్యలు చేపట్టబడాలన్నారు.ఎస్సీ ఎస్టీ కేసులలో కొంతమంది న్యాయవాదులు లాలూచికి పాల్పడుతున్నారని గతంలో ఎస్సీ ఎస్టీ చట్టాలను సవరించే ప్రయత్నం చేయగా దేశమంతా ఒక్కసారిగా పోరాటానికి దిగి షెడ్యూల్ కులస్తుల ప్రాణాలను షెడ్యూల్ కులస్తుల హక్కులను షెడ్యూల్ కులస్తుల రక్షణను కాపాడుకోగలిగారన్నారు.అదే తరహాలో షెడ్యూల్ కులాలకు చెందిన ఎస్సీ ఎస్టీ కేసులను కారణం లేకుండా తప్పుడుగా ఉపయోగించుకుంటున్న వ్యక్తులపై దానితోపాటు తప్పుడు భూ పత్రాలు సృష్టించుకుని న్యాయస్థానాల విలువైన సమయాన్ని వృధా చేస్తూ భూకబ్జాలకు పాల్పడుతూ ఎస్సీ ఎస్టీ కేసులు పెడుతున్న వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఇకపై ఎస్సీ ఎస్టీ కేసులలో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను అందుబాటులోనికి తీసుకువచ్చి న్యాయం చేయాలని కోరారు.సుప్రీం సీజే గవాయ్ తీర్పును దేశమంతా గౌరవిస్తుందన్నారు.ఎస్సీ ఎస్టీలను అహంకారంతో మదంపట్టి ఎవడైనా ఇకపై దూషిస్తే నేరుగా జైలుకేననే సంకేతాన్ని దేశవ్యాప్తంగా బలపరచబడే విధంగా న్యాయస్థానాలు చొరవ చూపాలన్నారు.దేశంలో జరుగుతున్న పరిస్థితులు దినదినానికి పూర్తిగా మారిపోతుండడంతో సుప్రీం సీజే తీర్పు శిరోధార్యమైందని పేర్కొన్నారు.దేశం గర్వించే నిర్ణయాన్ని ప్రకటించిన సీజేకు ఎన్నిసార్లు కృతజ్ఞతలు తెలిపిన తక్కువేనన్నారు.



# అమ్మవారి శక్తి ఆదర్శం

## నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి

## తొమ్మిది రోజుల పూజలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి

## అమ్మవారి ఆశీర్వాదంతో యువత సమాజాన్ని ప్రభావితం చేయాలి

**రాయపర్తి జై భీమ్ న్యూస్:-**

రాయపర్తి మండలంలోని తిరుమలాయపల్లి గ్రామంలో భవాని యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన దుర్గామాత పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడినది. ఈ పూజా కార్యక్రమానికి జై భీమ్ సంస్థ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ ా దుర్గామాత శక్తి, ధైర్యం, న్యాయం, ధర్మానికి ప్రతీక అని, సమాజం నుంచి చెడు తొలగించి మంచి విలువలను స్థాపించే శక్తి ప్రతి ఒక్కరిలో ఉండాలని పిలుపునిచ్చారు. దుర్గామాత ఆశీస్సులతో క్రమశిక్షణలో ఎదుగుతున్న యువత గ్రామాన్ని మండలాన్ని జిల్లాను ప్రభావితం చేసే యువతగా ఆదర్శవంతంగా ఎదగాలని మనస్ఫూర్తిగా అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వశపాక ఎల్లయ్య యువత,ముద్రబోయిన సాయి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు."

# తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

**జీఎస్టీ వసూళ్లే ఇందుకు నిదర్శనం**
**కాంగ్రెస్ పాలనపై కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్,అక్టోబర్ 3(జై భీమ్ న్యూస్):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా, సెప్టెంబర్ నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల వృద్ధి రేటులో తెలంగాణ దేశంలోనే అట్టడుగున ఉండటం దారుణమని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం, కేసీఆర్ సమర్థ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. జీఎస్టీ వృద్ధిలో ఈ పతనం, రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఎంత విధ్వంసం పాలయ్యిందో చెప్పే ఒక నిదర్శనమని కేటీఆర్ ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం నుండి ఐటీ వరకూ అన్ని రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి దన్ను ఇవ్వడంతో ఆర్థికవ్యవస్థ పరుగులు తీసి, రికార్డులు తిరగరాసిందని కేటీఆర్ తెలిపారు. కానీ, నేడు కాంగ్రెస్ పాలనలో, పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా కూడా అన్ని రంగాలూ నేలచూపులే చూస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ దైన్యమే తాండవిస్తోందని మండిపడ్డారు. అరాచకత్వం, అవినీతి, అనుభవలేమి కలగలసిన రేవంత్ పాలనలో తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి గురవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధ్వంసాన్ని వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.

# జియోలా క్యాంప సూరితో రీలయన్స్ వాటర్ మార్కెట్లో ప్రభంజనం సృష్టిస్తుందా

**250ఎంల్ 5రూపాయాలు ఆఫ్ లీటర్-10 ర్ సి**
**వన్ లీటర్-15 ర్ సి 2లీటర్-25 ర్ సి**




**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

రీలయన్స్ మళ్లీ కొత్త ప్రోడక్ట్తో మార్కెట్లోకి ఎంటర్ అవుతోంది. ఇప్పుడు "క్యాంపా ష్యూర్" అనే కొత్త ప్యాకేజ్డ్ వాటర్ బ్రాండ్ను మార్కెట్లో ప్రవేశపెడుతోంది. ఇది రూ.30,000 కోట్ల విస్తృతమైన ప్యాకేజ్డ్ వాటర్ మార్కెట్లో కొత్త పోటీని సృష్టించడానికి లక్ష్యంగా ఉంది. రీజనల్ బాటిలర్లతో భాగస్వామ్యం చేసుకుని, కాంపిటిటర్ల కంటే "20–30% తక్కువ ధరల్లో" ఈ బ్రాండ్ అందుబాటులో ఉంటుంది. ఈ స్ట్రాటజీ ద్వారా కేటగిరీని ప్రజలకు చేరువ చేయడం, మరియు కౌంటర్ఫైట్ వాటర్ ఉత్పత్తులను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదట "ఉత్తర భారత మార్కెట్లో" క్యాంపా ష్యూర్ ప్రారంభం కానుంది. టీ. కృష్ణకుమార్, రీలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ డైరెక్టర్, ఇట్ తో మాట్లాడి, "మేము రీజనల్ ప్యాకేజ్డ్ వాటర్ కంపెనీలతో భాగస్వామ్యం చేసుకుంటున్నాం. బాట్లింగ్, టెక్నాలజీ, మరియు బ్రాండింగ్ టై–అప్ల ద్వారా ఈ భాగస్వామ్యాలు ఏర్పడతాయి. ప్రస్తుతానికి ఏ కంపెనీని కొనుగోలు చేయాలన్న ప్లాన్ పెప్సికో తమ వాటర్ బ్రాండ్స్కి తక్కువ ఖర్చు చేశారు. కృష్ణ కుమార్ మాట్లాడుతూ "మేము కస్టమర్లకు సులభంగా అందే ధరలు పెట్టాలని ప్రయత్నిస్తున్నాం. క్యాంపా ష్యూర్ను కేవలం కొత్త ప్రోడక్ట్గా మార్కెట్లోకి తీసుకురావడం మాత్రమే కాదు. రీజనల్, లోకల్ తయారీదారులతో కలిసి పనిచేసి మంచి నాణ్యతా ప్రమాణాలు కాపాడతాం. ఈ బ్రాండ్ ద్వారా ప్రజలకు సులభంగా చేరువ అవుతాం. అలాగే నకిలీ ఉత్పత్తులను తగ్గిస్తాం" అని అన్నారు. ఉత్తర భారత మార్కెట్లలో క్యాంపా ష్యూర్ను రీలయన్స్ మొదట రెండు డజన్ రీజనల్ కంపెనీలతో కలిసి ప్రారంభించనుంది. అయితే, రీలయన్స్ ఇప్పటికే "ఇండిపెండెన్స్" అనే మరో ప్యాకేజ్డ్ వాటర్ బ్రాండ్ను కూడా విక్రయిస్తోంది, అది క్యాంపా ష్యూర్ కంటే కొంచెం ఎక్కువ ధరలో ఉంటుంది. కృష్ణకుమార్ చెప్పినట్టు, మార్కెట్లో చేరుకోవడానికి రీలయన్స్ ఒక్క బ్రాండ్కే పరిమితం కాకుండా, విభిన్న బ్రాండ్లను తీసుకువస్తోంది. ఎందుకంటే వాటర్ అనేది పలు మార్గాల్లో అమ్మబడుతుంది, ప్రతి మార్గం వేరుగా ఉంటుంది. క్యాంపా ష్యూర్ లాంచ్ కూడా జి.ఎస్.టీ మార్పుల సమయంలోనే జరుగుతోంది. సెప్టెంబర్ 22 నుంచి ప్యాకేజ్డ్ వాటర్ పై జి.ఎస్.టీ 18% నుండి 5% కి తగ్గించడంతో, అన్ని కంపెనీలు తమ వాటర్ బాటిల్ ధరలను తగ్గించాయి.

# దాండియా వద్ద రెండు గ్రూపుల ఘర్షణ

**పలువురు యువకులకు కత్తి గాయాలు**

**కామారెడ్డి,అక్టోబర్ 3(జై భీమ్ న్యూస్):**

జిల్లా కేంద్రంలో అర్ధరాత్రి కత్తిపోట్ల కలకలం రేపాయి. స్థానికంగా ఏర్పాటు చేసిన శాస్త్రి దుర్గామాత దాండియా వద్ద రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో మద్యం మత్తులో ఉన్న యువకులు ఒకరిపై ఒకరు పరస్పరం కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో ఐదుగురు యువకులకు చేతులు, పొట్ట, వీపు భాగలలో గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు పోలీసులకు సమచారం అందించారు. సమాచారం అందుకన్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని రెండు గ్రూపులను చెదరగొట్టారు. అనంతరం గాయపడిన యువకులను చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిని రాహుల్, మణిరాజు, మణికంఠ, కిరణ్, బాలాజీలుగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. దీంతో స్థానికులు.. భయాందోళనకు గురయ్యారు.

# సంపాదకీయం

## రాహుల్ అజ్ఞానానికి పరాకాష్ట !

విదేశాలకు వెళ్లడం..అక్కడ భారత్ పాలకులపై దుమ్మెత్తి పోయడం,ప్రజాస్వామ్యం అపహాస్యం అవు తోందని గగ్గోలు పెట్టడం కాంగ్రెస్ ఎంపి, విపక్షనేత రాహుల్ గాంధీకి బాగా అలవాటయిన కార్యక్రమం. విదేశీ గడ్డపై నుంచి దేశంపై దుమ్మెత్తి పోయడం అలవాటు చేసుకున్న నేతగా బహుళ ప్రచారం పొందు తున్నారు. విదేశీయతను పుణికి పుచ్చుకున్న అపరమేధావిగా నిరూపించుకుంటున్నారు. బిజెపిని విమర్శించినప్పుడల్లా ఆర్ఎస్ఎస్ భావజాలం అంటూ విమర్శలు చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి ఉంటే రాహుల్ ఇలా మాట్లాడరు. ఇకపోతే తమ పాలనలోనే భారతదేశం బాగా పరిఢ విల్లిందని, ఇతరుల అంటే బిజెపి పాలనలో దేశం సర్వనాశనం అవుతోందని, ఆర్ఎస్ఎస్, బిజెపిలు కలిసి దేశాన్ని నాశనం చేస్తున్నాయని ఆయన చేస్తున్న విమర్శలు అజ్ఞానానికి పరాకాష్టగా చూడాలి. నిజానికి ఈ దేశంలో రాహుల్‌కు ఉన్న అర్హత ఏమిటి. కేవలం రాజీవ్ గాంధీ తనయుడుగానే ఆయనకు స్థానం ఉంది. అంతకు మించిన రాజకీయ ప్రస్థానం ఆయనకు లేదు. వారసత్వ రాజకీయాల్లో పార్టీ అధ్యక్షుడిగా, ఎంపిగా వెలగబెడుతున్న రాహుల్ భారత్ ఔన్నత్యం, గొప్పతనం గురించి తెలియని అజ్ఞానిగా భావించాలి. అధికారం కల్ల అని తెలుసుకోవడంతో ఏదేదో మాట్లాడుతున్నారు. అడ్డగోలు విమర్శలు చేస్తున్నారు. బంగ్లాదశ్, నేపాల్ లాంటి ఆందోళనలు మనదేశంలోనూ రావాలని కోరుకుంటున్నారా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. వసుదైక కుటుంబ, సర్వేజనా సుఖినో భవంతు అన్న ఆర్యోక్తి మన మట్టిలో పుట్టిన అత్యున్నత మానవాతా వాద విలువలకు అద్దంపట్టేవి.. కానీ ఇవేవీ తెలియకుంటా ఏదోఒక చిన్న దేశానికి వెళ్లడం అక్కడ భారత్‌లో పాలన సరిగా లేదని, ఇక్కడ ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టి పోతోందని గొంతు చించుకుంటున్నారు. ఈ దేశంలో ప్రజలు ఎంతో ఉన్నతంగా ఆలోచించి కాంగ్రెస్‌ను ఆదరించారు. అది ఎన్ని దేశద్రోహ పనులు చేసినా వెనకేసు కొచ్చారు. ఎమర్జెన్సీతో భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అలాంటి పార్టీలో ఉంటూ ప్రజా స్వామ్యం గురించి, ఓట్ చోరీ గురించి గొంతు చించుకుంటున్నారు. అంతకు మించి ఆర్ఎస్ఎస్ గురించి అవాకులు చవాకులు పేలుతన్నారు. నిజానికి రాహుల్ భారతీయత కలిగిన నేత అయితే ఆర్ఎస్ఎస్ గరించి తెలుసుకుని ఉండేవారు. ఈదేశం కోసం, దేశ పటిష్టత కోసం, దేశం సర్వతో ముఖోన్నతి కోసం అహరహరం శ్రమిస్తున్న ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్. దాని గురించి తక్కువ మాట్లాడే వారు చరిత్ర హీనులు కాకతప్పదు. హిందూ సంస్కృతి నశిస్తే హిందూ సమాజమే ఉండదు. ప్రపంచానికి నాగరిక తను నేర్పిన దేశం కేవలం హిందూమతం, భారతదేశం మాత్రమే. ఎన్నోదాడులను, మత దురాచారా లను, మతమార్పిడులను తట్టుకుని కూడా భారత్ ఇవాళ ప్రపంచానికి వెలుగుదివిటీగా సాగుతోంది. ఆర్ఎస్ఎస్ శతవసంతాల వేళ విదేశీ గడ్డపై నుంచి ఆర్ఎస్ఎస్ గురించి చేసిన ప్రేలాపనలు ఎంతమాత్రం సహించ రానివి. ఎన్నో దాడులు, బలిదానాలు, మతమార్పిళ్ల నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం ప్రతి హిందువు కర్తవ్యం అంటూ డాక్టర్ కేశవ బలిరాం హెడ్గేవార్ వంద సంవత్సరాల క్రితం స్థాపించిన 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' నేడు భారతదేశ చరిత్రను పునర్లిఖించే క్రమంలో ఉన్నది. 1925 విజయదశమి రోజున నాగపూర్‌లో హెడ్గేవార్ స్థాపించిన ఈ సంస్థ దినదిన ప్రవర్ధమానమై దేశ ఐక్యతకు, ప్రపంచ శాంతికి పాటుపడుతోంది. 'నమస్తే సదా వత్సలే మాతృ భూమే' ఇది ఆ సంఘ్ ప్రాణగీతం. తల్లి భరతమాతను ఈ ప్రపంచానికే విశ్వగురువుగా నిలబెట్టాలన్నది ఆరెస్సెస్ ఏకైక లక్ష్యం. అందుకోసం ప్రతి భారతీయుడినీ, ముఖ్యంగా యువతను దేశ నిర్మాణంలో పాలు పంచుకునేలా చేయాలన్నదే తపనతో పనిచేస్తున్న ఏకైక సంస్థ అనడంలో ఎలాంటి అనుమానాలు లేవు. స్వాతంత్య్ర పోరాటంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పాలుపంచుకోలేదనేది చరిత్ర తెలియని దేశ వ్యతిరేకుల ఆరోపణ. స్వాతంత్య్రం కోసమే దేశ భక్తులను సంఘ్ తయారు చేసింది. హెడ్గేవార్ 1921, 1931లో జైలు నిర్బంధానికి గురయ్యారు. వార్ధాలో హెడ్గేవార్‌ను కలుసుకున్న గాంధీజీ సంఘ్ క్రమశిక్షణను ప్రశంసించిన విషయం తెలుసుకుంటే మంచింది. దేశం పెను ప్రమాదాలు, విపత్తులు ఎదుర్కొన్నప్పుడు స్వయం సేవకులు తమ ప్రాణాలు కూడా లెక్క చేయకుండా ప్రజలకు సేవలందిస్తోంది. పాక్, చైనాలతో భారత్ యుద్ధం చేసిన సమయంలో భారత సైన్యానికి అండగా నిలబడ్డ సంస్థ కూడా ఆర్ఎస్ఎస్ అని రాహుల్ తెలుసుకుంటే మంచిది. దేశ విభజన, పంజాబ్, బెంగాల్ ప్రాంతాల్లోని హింస, దోపిడీ, అత్యాచారాలను నిలువరించడం, వలస వచ్చిన శరణార్థు లకు శిబిరాల ఏర్పాటు, కరువు సమయం లో నిత్యావసర వస్తువులను అందించడం వంటి చర్యల ద్వారా సంఘ్ చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. 1977 నాటి దివిసీమ ఉప్పెనకు బలైన 20వేల మంది మృతదేహాల ను, పశువుల కళేబరాలనూ ఖననం చేసిన ఘనత సంఘ కరసేవకులదే. 1975 నాటి ఎమర్జెన్సీ సమయం లో జైలుకు వెళ్లిన వారిలో అనేకులు స్వయం సేవకులు ఉన్నారు. అవివేకంతో కూడిన అభ్యాసం కంటే జ్ఞానం మేలు. జ్ఞానం కంటే ధ్యానం ఉత్తమం. ధ్యానం కంటే కర్మఫల త్యాగం మంచిది. ఆ త్యాగం వల్ల మనశ్శాంతి కలుగుతుంది.' అని భగవద్గీత శ్లోకం భావం. ప్రపంచవ్యాప్తంగా వివిధ ఆశయాలతో కూడిన అనేక సంస్థలు ఉన్నాయి. అయితే వందేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ త్యాగాలకు సాటిరాగల మరో సంస్థ లేదనే చెప్పాలి. ఎందుకంటే ఆయా సంస్థలకు స్వలాభాపేక్ష ఉంది. కానీ ఆర్ఎస్ఎస్‌కు మాత్రం దేశ హితమే స్వార్థంగా ఉంది. వేల సంవత్సరాల భారతీయ సామాజిక విలువలే ఆలంబనగా, సామాజిక జీవనంలో ఏర్పడిన లోటుపాట్లను అధిగమిస్తూ, జీవన విధానంలో దృఢత్వం, సమాజం కోసం అంకితమైన వ్యక్తిత్వం తో ఓ విలక్షణమైన కార్యదీక్ష కలిగిన క్రమశిక్షణాయుత సమూహం ఆరెస్సెస్ సొంతం. అందుకే, కాలగమ నంలో అవరోధాలను, అణచివేతలను అధిగమిస్తూ... ప్రతికూల పరిస్థితుల్లో సైతం తన ప్రాబల్యాన్ని విస్తరిస్తూ, భారతీయ సంస్కృతిలోని సనాతన మూలాల నుంచి జాతీయవాద భావనతో ఆవిర్భవించి, మానవతా వాదాన్ని ఆవిష్కరిస్తోంది. దేశభక్తి అంటే జెండా ఎగరేయడం, దేశభక్తి గీతాలు పాడడం, ఐక్యత ప్రతిజ్ఞ చేయడం కాదని, ఈ స్ఫూర్తి మన ప్రవర్తనలో ప్రతిబింబించి, సమాజంలో పరివర్తనకు బీజాలు వేయాలన్నది ఆరెస్సెస్ లక్ష్యం. సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో అరమరికలు లేకుండా కలిసి పనిచేసే అలవాట్లను ఆర్ఎసెస్ నేతలు ప్రేరేపించారు. ఈ స్ఫూర్తి కారణంగానే వందలాది సంఘ్ ప్రేరేపిత సంస్థలు భారతదేశ మంతటా పనిచేస్తున్నా ఎక్కడా అవినీతి, బంధుప్రీతి ఆరోపణలు చెలరేగడం కనిపించదు. పైగా, వాటి పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం స్పష్టంగా కనిపిస్తుంది. కులం, వర్గం, మతం, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు సమైక్యంగా ఉండాలని మాటలు చెప్పడం కాకుండా, ఆచరణలో ఆ విధంగా జీవించే వాతావరణం ఏర్పాటు చేయడంలో ఆరెస్సెస్‌ను మించిన మరో సంస్థ లేదని చెప్పవచ్చు. అందుకే రాజకీయాల పరిధిని మించి చూడలేని రాహుల్ లాంటి వారికి ఆరెస్సెస్ కార్యపద్ధతి అర్థం కాదు. దేశ ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చూస్తేనే ఈ సంస్థ సిద్దాంతం అవగతమవుతుంది. ఆవిర్భావం నుంచి రాజకీయ అధికారం కోసం కాకుండా 'వ్యక్తి నిర్మాణం' కేంద్రంగా, ప్రజలందరి శ్రేయస్సు కోసం ఆరెస్సెస్ పనిచేస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు సహాయం చేయడానికి, సహాయ కార్యక్రమాలను నిర్వహించడానికి, పేద పిల్లలకు విద్య, వైద్య సదుపాయాలు అందించడానికి, వృద్ధులకు సేవ చేయడానికి స్వయం సేవక్‌లు అందించే సేవలలో వివక్ష మచ్చుకైనా కనిపించదు. ఇంతటి ఉదాత్త ఆశయంతో పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ పట్ల ఏహ్య భావంతో రాహుల్ నోరు పారేసుకుంటున్నారు. బిజెపితో కలిసి అని నిందిస్తున్నారు. ఇలాంటి నిందలతో అధికారంలోకి రావాలనుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం అని తెలుసుకోవాలి.

# భారత్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి

**కొలంబియా పర్యటనలో రాహుల్ వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,అక్టోబర్2(జై భీమ్ న్యూస్):**



నరేంద్ర మోడీ పాలనలోని భారత్‌లో ప్రజాస్వామ్య దాడులు జరుగుతున్నా యంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. దేశానికి అత్యంత ప్రమాదకరమైనది ఏదైనా ఉందంటే అది దేశంలో ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడేనంటూ మండిపడ్డారు. కొలంబియా పర్యటనలో ఉన్న ఆయన ఈఐఏ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారత్‌లో ఎన్నో మతాలు, కులాలు, సంప్రదాయాలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రతిఒక్కరికీ చోటుకల్పిస్తుంది. కానీ ప్రస్తుతం ఈ వ్యవస్థ ముప్పేటదాడిని ఎదుర్కొంటోందన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ.. ఇంధన వినియోగంలో వచ్చిన మార్పులతో అనేక సామ్రాజ్యాల సృష్టి జరుగుతూవస్తోంది. బ్రిటిష్‌వారు ఆవిరి యంత్రం, బొగ్గుపై నియంత్రణ సాధించారు. తర్వాత వారు సూపర్‌పవర్‌గా మారారు. ఆ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి 1947లో మేం స్వాతంత్య్రం సాధించుకున్నాం. పెట్రోల్ వినియోగం పెరిగింది. ఆ క్రమంలో అమెరికన్ల పట్టుపెరిగింది. ప్రపంచం ఇప్పుడు ఎలక్ట్రిక్ మోటార్ వైపు మళ్లుతోంది. ఇప్పుడు పోటీ అమెరికా, చైనా మధ్య నెలకొని ఉంది. ఈ విషయంలో చైనానే ముందుంది. చైనాకు భారత్ పొరుగుదేశం. అమెరికాకు మిత్రదేశం. ఈ రెండు దేశాలు పోటీపడుతుంటే మధ్యలో మేం ఉన్నాం. చైనాకంటే భారత్ జనాభా ఎక్కువ. ఆ దేశంలో కేంద్రీకృత వ్యవస్థ ఉంది. ఇండియాలో వికేంద్రీకృత, వైవిధ్య వ్యవస్థ ఉంది. అది సంక్లిష్టంగా ఉంటుంది. చైనాతో పోల్చుకుంటే భారత్‌కున్న సామర్థ్యాలు భిన్నమైనవి. మా దేశం అధ్యాత్మిక, సైద్దాంతిక సంప్రదాయాలను కలిగిఉంది. అవి ఈనాటికీ ఆచరణీయమైనవి. చైనాలాగా భారత్ తన ప్రజలను అణచి వేయదని రాహుల్ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ఆర్థిక వృద్ధి ఉంది. అయితే మాది సేవల ఆధారిత ఆర్థిక వ్యవస్థ. కానీ ఉత్పత్తి భారీ స్థాయిలో లేకపోవడంతో ఉద్యోగాల కల్పన ఆశించినస్థాయిలో లేదు. చైనా అప్రజాస్వామిక వాతావరణంలో ఉత్పత్తి చేస్తోంది. కానీ మాకు ప్రజాస్వామ్య వ్యవస్థే ఉండాలి. అలాంటి వ్యవస్థను అభివృద్ధి చేయడమే సవాలని పేర్కొన్నారు.

## కెనడాలో భారతీయ సినిమాల నిలిపివేత

**థియేటర్లపై వరుస దాడులతో నిర్ణయం**

**టోరంటో,అక్టోబర్ 3(జై భీమ్ న్యూస్):**

వరుస దాడులు జరుగుతోన్న నేపథ్యంలో కెనడాలోని ఓ థియేటర్‌లో భారతీయ సినిమాల ప్రదర్శనను నిలిపివేశారు. భారతీయ సినిమాలు ప్రదర్శితమవుతోన్న సమయంలోనే ఈ దాడులు జరుగుతున్నాయని అందుకే వాటి ప్రదర్శనను రద్దు చేస్తున్నామని థియేటర్ యాజమాన్యం తెలిపింది. కెనడాలోని ఓక్‌విల్లే ప్రాంతంలో ఫిల్మ్.కా థియేటర్‌లో వారం రోజుల వ్యవధిలోనే రెండుసార్లు దాడులు జరిగాయి. దీంతో భారతీయ సినిమాల ప్రదర్శనను నిలిపివేసింది. ఆ సినిమాల్లో 'కాంతార చాప్టర్ 1', 'ఓజీ' కూడా ఉండడంతో వాటిని కూడా ప్రదర్శించడం లేదని యాజమాన్యం తెలిపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 25న మొదటిసారి దాడి జరిగింది. ఇద్దరు అనుమానితులు హాలుకు నిప్పు అంటించే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన సిబ్బంది వెంటనే మంటలను ఆర్పారు. దీంతో పెద్దగా నష్టం జరగకపోవడంఓ ఊపిరి పీల్చుకున్నారు. తాజాగా అక్టోబర్ 2న మరో దాడి జరిగింది. తెల్లవారుజాము ప్రాంతంలో ఒక అనుమానితుడు థియేటర్ ప్రవేశద్వారం వద్ద కాల్పులు జరిపాడు. దీంతో యాజమాన్యం సినిమాలను నిలిపివేసింది. ఈ దాడుల వెనక ఖలిస్థానీ ఉగ్రవాదుల హస్తం ఉన్నట్లు థియేటర్ యాజమాన్యం అనుమానిస్తోంది. అయితే పోలీసులు మాత్రం ఈ విషయాన్ని నిర్ధరించలేదు. కెనడాలోని ఖలిస్థానీ ఉగ్రవాదులు (ఐఠజ్జీ÷తిబబిజీనితి ఉసనీబూబ) వాంకోవర్‌లోని భారత్ (ఎనిటతిజీ) కాన్సులేట్‌ను సీజ్ చేస్తామంటూ ఇటీవల బెదిరింపులకు పాల్పడిన విషయం తెలిసిందే. దీంతో ఈ థియేటర్ దాడుల వెనక కూడా వారి హస్తం ఉండి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

## రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

**భారత్ తమకు మంచి మిత్రదేశమన్న పుతిన్**

**అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గదద్దని హితవు**

**మాస్కో,అక్టోబర్ 3(జై భీమ్ న్యూస్) :**



రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందున భారత్‌పై ట్రంప్ భారీ సుంకాలతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందిస్తూ ట్రంప్ విధానాలను తీవ్రంగా ఖండించారు. బయటి దేశాల ఒత్తిడికి భారత్ తలొగ్గకూడదని చెప్పారు. గురువారం దక్షిణ సోచిలోని మీడియాతో పుతిన్ మాట్లాడారు. మాస్కోతో ఇంధన వాణిజ్యాన్ని తగ్గించుకోవాలని ఇతర దేశాలపై ట్రంప్ చేస్తున్న ఒత్తిడిని పుతిన్ తప్పుబట్టారు. ఈ చర్య వల్ల వాషింగ్టన్‌కే ఎదురుదెబ్బ తగులు తుందని హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే.. అది ప్రపంచంలోని ఇంధన ధరలపై ప్రభావం పడుతుందన్నారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఎక్కువగా పెంచేలా చేస్తుందని.. దాంతో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుందని హెచ్చరించారు. ఈసందర్భంగా డిసెంబరులో భారత్ లో పర్యటించనున్న విషయాన్ని పుతిన్ వెల్లడించారు. ప్రధాని మోదీతో తనకు మంచి స్నేహబంధం ఉందని చెప్పారు. ఇక, అమెరికా విధించిన శిక్షాత్మక సుంకాల నేపథ్యంలో భారత్ ఎదుర్కొంటున్న నష్టాలను రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు సమతుల్యం చేస్తాయన్నారు. వాణిజ్య ఇబ్బందులను తొలగించేందుకు తాము చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. భారత్‌తో ఏఐ భాగస్వామ్యానికి మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఆ దేశం నుంచి మరిన్ని వ్యవసాయ, ఔషధ ఉత్పత్తులు కొనుగోలు చేస్తామన్నారు. ఈసందర్భంగా అమెరికన్ మార్కెట్‌కు తాము పెద్ద మొత్తంలో యురేనియంను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఓ పేపర్ టైగర్ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కూడా పుతిన్ స్పందించారు. 'యూరప్‌లో పెరుగుతున్న రక్షణాత్మక చర్యలను తాము నిశితంగా గమనిస్తున్నామన్నారు. రష్యా ఉక్రెయిన్‌తోనే కాకుండా మొత్తం నాటో కూటమితోనే యుద్ధం చేస్తోందన్నారు. అయినా తమను కొందరు కాగితపు పులిగా పేర్కొంటున్నారు. మరి నాటో ఏంటని ట్రంప్‌నకు కౌంటర్ ఇచ్చారు.

## క్రైస్తవుల ఐక్యతను చాటుదాం.

**హన్మకొండలో దళిత క్రైస్తవుల చారిత్రక ఐక్యసభ**

**తెలంగాణలో క్రైస్తవ సమాజంపై అమానుష దాడులను అరికట్టాలి**

**సమాజ సేవలో క్రైస్తవ సమాజం ముందుండాలి**



**హన్మకొండ (జై భీమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లా కేంద్రంలో దళిత క్రైస్తవుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చారిత్రక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గత 75 ఏళ్లుగా దళిత క్రైస్తవులపై జరుగుతున్న అన్యాయాలు, కుట్రలు, వివక్షలపై లోతైన చర్చలు జరిగాయి. ఇకపై మోసపోకుండా, దళిత క్రైస్తవులు ఐక్యతతో ముందుకు సాగాలనే నిర్ణయానికి హాజరైన నేతలు, ప్రముఖులు ఒకే స్వరంతో పిలుపునిచ్చారు.ఈ సందర్భంలో రిటైర్డ్ డీఎస్పీ విలియంకు హన్మకొండ జిల్లా కన్వీనర్ బాధ్యతలు అప్పగించగా, ప్రొఫెసర్ డాక్టర్ నతనియేల్ కు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఈర్ల కుమార్, మాదిగ దళిత క్రైస్తవ ఐక్యవేదిక ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్,బరిగెల శివ,జై భీమ్ టీవీ ఫౌండర్ చైర్మన్ టీ. జాన్సన్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ల్యాధల జాన్సన్, వరంగల్ జిల్లా కన్వీనర్ సమన్న, ఓ.యూ పీహెచ్.డి స్కాలర్ టీచర్స్ కె. డానియల్, చి. శ్రీనివాసులు వైస్ ప్రెసిడెంట్ మాదాసి భిక్షపతి "దళిత క్రైస్తవులపై జరుగుతున్న కుట్రలను ఎదుర్కోవడానికి ఐక్యతే మహాయుధం. మన హక్కుల కోసం, మన గౌరవం కోసం, మన భవిష్యత్తు కోసం ఇకపై విభజనలు లేకుండా అందరం కలిసికట్టుగా పోరాడుదాం" అని వారు గర్జించారు

## విదేశీ విద్యార్థులపై ట్రంప్ కొరడా

**వాషింగ్టన్,అక్టోబర్2(జై భీమ్ న్యూస్):**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో హుకూం జారీచేశారు. విదేశీ విద్యార్థుల రాకపై ఆంక్షలు లాంటి కత్తి పెట్టారు. పరిమిత సంఖ్యలోనే వారిని అనుమతించాలని యూనివర్సిటీలను ఆదేశించారు. అమెరికా ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల అడ్మిషన్లను పరిమితం చేయాలని వైట్ హౌజ్ విశ్వవిద్యాలయాలకు తేల్చిచెప్పింది. ఈమేరకు ప్రతిపాదించిన నిబంధనలను మెమో రూపంలో దేశంలోని ప్రధాన యూనివర్శిటీలకు పంపింది. ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల సంఖ్యపై పరిమితి, జాతి, లింగ ఆధారిత నియామకాలు నిలిపివేయడం, విద్యార్థుల అడ్మిషన్ సమయంలో కచ్చితంగా ప్రామాణిక పరీక్ష నిర్వహించడం వంటివి చేపడితేనే ప్రభుత్వ నిధుల కేటాయింపులో ప్రాధాన్యం లభిస్తుందని వెల్లడించింది. ఈ నిబంధనలను అంగీకరించిన విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం నుంచి వచ్చే లబ్ధిని పొందవచ్చని ఆ లేఖలో వెల్లడించారు. వీటిల్లో విద్యార్థులకు ప్రభుత్వ రుణాలు, గ్రాంట్లు, కాంట్రాక్టులు, రీసెర్చి నిధులు, విదేశీ స్కాలర్స్‌కు వీసా అనుమతులు, ట్యాక్స్ కోడ్‌లో ప్రాధాన్యం వంటివి పొందవచ్చని పేర్కొంది. అమెరికాలో ఉన్నతవిద్యను పునర్ వ్యవస్థీకరించి తమ భావజాలానికి అనుకూలం గా మార్చుకోవడానికి ట్రంప్ కార్యవర్గం చేస్తున్న మరో యత్నంగా దీనిని భావిస్తున్నారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం ప్రభుత్వంతో 500 మిలియన్ డాలర్ల డీల్ చాలా దగ్గరగా ఉందని పేర్కొన్నారు. వైట్‌హౌస్ నుంచి లేఖలు అందుకొన్న వాటిలో అమెరికాలోని ఎంఐటీ సహా ప్రముఖ విశ్వవిద్యాలయాలు మొత్తం ఉన్నాయి. ఈ క్రమంలో విదేశీ వీసాలపై వచ్చే విద్యార్థుల సంఖ్య 15 శాతానికి మించి ఉండకూడదు. ఒకే దేశం నుంచి వచ్చిన విద్యార్థుల సంఖ్య 5 శాతానికి మించకూడదు. విదేశాల నుంచి అందే నిధుల వివరాలను బహిర్గతం చేయాలి. విద్యార్థుల అడ్మిషన్,, ÷నాన్షియల్ ఎయిడ్ సమయంలో లింగ, జాతి, జాతీయత, రాజకీయ భావజాలం, జెండర్ ఐడెంటిటీ, లైంగిక ఆకర్షణ, మతపరమైన అంశాలు పరిగణనలోకి తీసుకోకూడదు. అండర్ గ్రాడ్యుయేట్ దరఖాస్తుదారులు కచ్చితంగా ప్రామాణిక పరీక్షను పూర్తిచేయాల్సిందే. విద్యా స్వేచ్ఛను కాపాడే విధానాలు అమలుచేయాలి. సంప్రదాయవాద ఆలోచన సరళిని ఇబ్బందిపెట్టే, దాడులకు పాల్పడే యూనిట్స్‌ను తొలగించడం వంటివి ఉన్నాయి. విద్యాలయాలను ఇబ్బందిపెట్టేలా రాజకీయ ప్రదర్శనలు, విద్యార్థులను లేదా గ్రూపులను వేధించకుండా చర్యలు చేపట్టాలి. ఉద్యోగులు అధికారిక విధుల సమయంలో రాజకీయ ప్రసంగాలు, చర్యలకు దూరంగా ఉండాలి. బాత్‌రూమ్‌లు, లాకర్ రూమ్‌లు లింగ ఆధారంగా వేర్వేరుగా ఉండాలి. హార్డ్‌సైన్స్ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉచిత ట్యూషన్ ఫీజ్, ప్రోత్సాహకం కింద 2 మిలియన్ డాలర్లు మించి ఇవ్వాలని ప్రతిపాదించారు.

జై భీమ్
POWER OF PEOPLE
Jai Bheem

# విలువలతో వృద్ధికి తెలంగాణే చిరునామా : మంత్రి శ్రీధర్ బాబు




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ హిటెక్స్%-%హెచ్ఐసీసీలో శుక్రవారం ప్రారంభమైన 'జైటో కనెక్ట్ 2025' లో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం గ్రోత్ విత్ వాల్యూస్ (విలువలతో వృద్ధి)కు చిరునామాగా మారిందని, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ మూడు రోజుల వ్యాపార %-%ఉద్యముల మహాసభను జైన ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జేఐటిఓ)హైదరాబాదు చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు కలిసి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ %-% పెట్టుబడిదారులు ఇప్పుడు సబ్సిడీలు, రాయితీల కన్నా నైతికత, సమగ్రత, స్థిరమైన అభివృద్ధి పై ఎక్కువగా దృష్టి పెడుతున్నారని తెలిపారు. భవిష్యత్తు కోసం తెలంగాణ వేచి ఉండడం లేదు %-% భవిష్యత్తును నిర్మిస్తోంది అని స్పష్టం చేశారు. తెలంగాణలోని ఇన్నోవేషన్ ఎకోసిస్టం, పారదర్శక పరిపాలన, బలమైన విధానాలు పెట్టుబడిదారులకు కొత్త అవకాశాలు అందిస్తున్నాయని హామీ ఇచ్చారు. జైన సమాజం లోని సేవా భావం, తెలంగాణ ఆవిష్కరణలతో కలిస్తే ప్రపంచానికి విలువలతో కూడిన వృద్ధి మోడల్ అవుతుంది. యువ పారిశ్రామికవేత్తలకు పిలుపునిస్తూ %-% నిజమైన యూనికార్న్ అంటే బిలియన్ డాలర్ల విలువ కలిగిన కంపెనీ కాదు, బిలియన్ మందికి జీవన మార్పు తెచ్చే సంస్థే," అని ప్రేరణనిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు బాబా రాందేవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, అలాగే జైటో హైదరాబాదు ప్రతినిధులు రోహిత్ కోఠారి, లలిత్ చోప్రా, విశాల్ అంచాలియా, బి.ఎల్. భండారి, సుషీల్ తదితరులు పాల్గొన్నారు.

## అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న కొండేటి శ్రీధర్



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

బీజేపీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బంగారు శృతి స్వగృహంలో శుక్రవారం నిర్వహించిన సాయిబాబా పూజలో వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పాల్గొన్నారు. తరువాత ఆయన హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో జరిగిన అలయ్ బలయ్ కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కంబంపాటి పుల్లారావు, నేత గజ్జెల శ్రీరాములు కూడా పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో కఠిన చర్యలు


జైలు శిక్షలు, జరిమానాలతో వార్నింగ్ ఇచ్చిన పోలీసులు



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ నగరంలో ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం రాత్రి మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై ఉక్కుపాదం మోపారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ప్రత్యేక తనిఖీల్లో ఆరుగురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు పట్టుబడ్డారు. తరువాత వారిని గౌరవ మేజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం ఎదుట హాజరుపరచగా, ముప్పుడి కరుణాకర్ (కరీమాబాద్, వరంగల్), గుగులోత్ భీమా (కేసముద్రం, మహబూబాబాద్) అనే ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. వెంటనే వారిని హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు. మిగతా నలుగురికి ఒక్కొక్కరికి ?2,500 జరిమానా విధించగా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన మరో నలుగురికి కోర్టు రూ.2,000 జరిమానాలు విధించింది. ఈ చర్యలు పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, అదనపు డీసీపీ ఆర్. ప్రభాకర్ రావు, ఏసీపీ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో జరిగాయి. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. ఇకపై ఇలాంటి వారికి కనికరం ఉండదు. కోర్టు శిక్షలతో పాటు లైసెన్సులు సస్పెండ్ చేస్తాం అని వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. సుజాత స్పష్టం చేశారు.

## దసరా సందడి.. మద్యం అమ్మకాలలో రికార్డు బద్దలు



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

దసరా పండుగ ఉత్సాహం తెలంగాణ రాష్ట్రంలో మద్యం అమ్మకాలపై స్పష్టంగా ప్రభావం చూపింది. పండగ వేళ మందుబాబులు బార్లు, వైన్ షాపుల వద్ద క్యూలు కట్టి కొనుగోళ్లు సాగించడంతో రికార్డు స్థాయిలో అమ్మకాలు నమోదయ్యాయి. ఎక్సైజ్ శాఖ గణాంకాల ప్రకారం, సెప్టెంబర్ 30న ఒక్క రోజే రూ.333 కోట్ల మద్యం అమ్ముడవగా, అక్టోబర్ 1న మరో రూ.86 కోట్ల మద్యం విక్రయమైంది. రెండు రోజుల్లో కలిపి దాదాపు రూ.419 కోట్ల టర్నోవర్ నమోదై, ఇది సాధారణ రోజుల్లో నమోదయ్యే విక్రయాలతో పోలిస్తే దాదాపు రెట్టింపు అని అధికారులు తెలిపారు. గాంధీ జయంతి కారణంగా అక్టోబర్ 2న రాష్ట్రవ్యాప్తంగా మద్యం షాపులు, మాంసం దుకాణాలు మూతపడ్డాయి. దీంతో ఒక రోజు ముందుగానే ప్రజలు పెద్ద ఎత్తున మద్యం కొనుగోలు చేశారు. అక్టోబర్ 1న ఉదయం నుంచే వైన్ షాపుల వద్ద పొడవైన క్యూలు కనిపించాయి. హైదరాబాద్ సహా వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం వంటి ప్రధాన నగరాల్లో మద్యం షాపులు కిటకిటలాడాయి. పల్లెల్లో కూడా ప్రజలు ముందుగానే సరఫరా కోసం మద్యం నిల్వ చేసుకున్నారు. దసరా పండుగ ఈసారి అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజునే రావడంతో ఒకేసారి రెండు కారణాల వల్ల అమ్మకాలు పెరిగాయి. షాపులు మూతపడే పరిస్థితిని ముందుగానే అంచనా వేసిన మందుబాబులు ముందురోజే స్టాక్ చేసుకోవడంతో మద్యం విక్రయాలు అతి పెద్దస్థాయిలో జరిగాయి. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ లెక్కల ప్రకారం ఈసారి దసరా సీజన్‌లో మద్యం అమ్మకాలు గత ఏడాదితో పోలిస్తే 25 నుంచి 30 శాతం ఎక్కువగా జరిగాయి. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు కూడా భారీగా ఆదాయం లభించింది. పండుగ సీజన్‌లో ఇంత రికార్డు స్థాయిలో విక్రయాలు జరగడం రాష్ట్రంలో చర్చనీయాంశమైంది.

## వైభవంగా చిన్న వడ్డపల్లిలో రావణ దహనం

చెడుపై మంచి సాధించిన విజయమే దసరా : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

విజయదశమి పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో, అలాగే చిన్న వడ్డపల్లి చెరువు సమీపంలో తొలిసారి నిర్వహించిన రావణ దహనం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ రెండు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్ధన్నపేట శాసన సభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు రావణుడి భారీ ప్రతిమలను దహనం చేసి, ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. రామలీలా ప్రాంగణం, వడ్డపల్లి చెరువు ప్రాంగణం సందడిగా మారాయి. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడాతూ.. దసరా పండుగ అనేది కేవలం ఉత్సవం మాత్రమే కాదు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. రావణ సంహారం ధర్మం ఎల్లప్పుడూ గెలుస్తుందని గుర్తుచేస్తుంది. మనం జీవితంలో ఉన్న ప్రతికూలతలను జయించి ముందుకు సాగాలి. భారతీయ సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది అని ఎమ్మెల్యే అన్నారు. వడ్డపల్లి చెరువు వద్ద తొలిసారి ఇంత పెద్ద ఎత్తున రావణ వధ ఉత్సవం నిర్వహించిన నిర్వాహకులను అభినందించి సత్కరించారు. "ఇలాంటి కార్యక్రమాలు యువతలో మంచి విలువలు, సాంప్రదాయాల పట్ల గౌరవభావం పెంపొందించేందుకు ఎంతో ఉపయుక్తం. సాంస్కృతిక విలువలు, భక్తి, ఐకమత్యం కలగలిపే ఉత్సవాలను ప్రతి సంవత్సరం మరింత వైభవంగా జరపాలి" అని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, క్రాకర్స్ షో ప్రేక్షకులను అలరించాయి. స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిర్వాహక కమిటీ సభ్యులు, యువకులు, పట్టణ ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారు.

## దసరా వేడుకల్లో విషాదం

డీజే ట్రాలీ కింద పడి బాలుడు మృతి

**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

దసరా పండగ సంబరాలు విషాదంగా మారాయి. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కొల్లాపురం గ్రామంలో జరిగిన దసరా వేడుకల్లో డీజే ట్రాలీ కిందపడి నాలుగేళ్ల చిన్నారి జశ్వంత్ మృతి చెందాడు. గ్రామంలో దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన డీజే వద్ద ప్రజలు ఉత్సాహంగా డాన్స్ చేస్తుండగా, ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ట్రాలీ కిందపడిన బాలుడు అక్కడికక్కడే గాయాలకు గురయ్యాడు. స్థానికులు గమనించి వెంటనే బాలుడిని మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. చిన్నారి మృతిచెందిన వార్త తల్లిదండ్రులు, బంధువులను కృంగదీసింది. గూడూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దసరా ఉత్సవాల్లో చోటుచేసుకున్న ఈ విషాదకర ఘటనపై గ్రామస్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.



## కొబ్బరి బొండాల్లో గంజాయి స్మగ్లింగ్ - ముఠా అరెస్టు చేసిన పోలీసులు



**హైద్రాబాద్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

నగరంలో మరోసారి గంజాయి రవాణా ముఠా పోలీసుల బారినపడింది. బుధవారం పెద్ద అంబర్‌పేట వద్ద తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. పోలీసుల ఈగిల్ బృందం తెలిపిన వివరాల ప్రకారం, విశాఖపట్నం నుంచి రాజస్థాన్‌కు తరలిస్తున్న సుమారు 400 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా కొబ్బరి బొండాల మాటున గంజాయి దాచిపెట్టి రవాణా చేస్తుండగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, రవాణాకు ఉపయోగించిన డీసీఎం వాహనం, కారును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## అతివలకు అండగా ఆదిలాబాద్ షీటీం బృందం



**ఆదిలాబాద్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా షీటీం బృందం మహిళలకు అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. దుర్గానవరాత్రి ఉత్సవాల్లో కూడా షీటీం బృందం ప్రత్యేక పాత్ర పోషించిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు 24 పిటీ కేసులు నమోదు చేయగా, పట్టణంలో 9 మందిపై, మావల పోలీస్ స్టేషన్ పరిధిలో 9 రెడ్‌హ్యాండ్ కేసులు నమోదు చేశామని ఎస్పీ వెల్లడించారు. మహిళలు, చిన్నారుల రక్షణ కోసం ఆదిలాబాద్ పోలీస్ వ్యవస్థ 24 గంటలూ అందుబాటులో ఉంటుందని, ఎప్పటికప్పుడు సేవలు అందిస్తుందని ఎస్పీ అఖిల్ మహాజన్ హామీ ఇచ్చారు.

## ఏడుపాయలలో తగ్గని మంజీరా ఉధృతి

**మెదక్,అక్టోబర్ 3(జై భీమ్ న్యూస్):**

మెదక్ జిల్లా ఏడుపాయలలో మంజీరా నది ఉధృతి కొనసాగుతోంది. దీంతో వన దుర్గామాత ఆలయాన్ని ఆనుకుని భారీగా వరదనీరు ప్రవహిస్తోంది. రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి నిత్య పూజలు చేస్తున్నారు. వనదుర్గ ఆనకట్ట నుంచి 1.09లక్షల క్యూసెక్కుల వరదనీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దసరా సందర్భంగా భక్తులు రాకుండా కట్టడి చేశారు. నది పరివాహకం నుంచే భక్తులు దండాలు పెట్టుకుని వెళ్లారు.

# భద్రకాళి దేవీ శరన్నవరాత్రులు విజయదశమితో ముగింపు

**దేవి నవరాత్రుల వియవంతానికి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదములు ఆలయ ఈఓ రామల సునీత**

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

చరిత్ర ప్రసిద్ధి గాంచిన వరంగల్ శ్రీ భద్రకాళి దేవస్థానంలో పది రోజులపాటు అత్యంత వైభవంగా కొనసాగిన దేవీ శరన్నవరాత్రులు విజయదశమి పర్వదినంతో ఘనంగా ముగిశాయి. ఉదయం నిత్యాహ్నికం అనంతరం కలశోద్వాసన నిర్వహించి అమ్మవారికి సామ్రాజ్య పట్టాభిషేకం చేసి, అనంతరం చక్రతీర్థోత్సవం, ధ్వజావరోహణం జరిపారు. అమ్మవారి దర్శనార్థం దాదాపు ఎనభై వేల మంది భక్తులు విజయదశమి రోజున ఆలయానికి తరలివచ్చి ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. శమీ వృక్షానికి పూజలు చేసి, జమ్మి ఆకులను పరస్పరం పంచుకోవడం ఈ సందర్భంగా విశేషంగా సాగింది. విజయదశమి రోజు అమ్మవారిని దర్శించుకున్న వారిలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బందా ప్రకాష్ తదితర ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ఉన్నారు. శుక్రవారం ఉభయదాతలుగా రత్న హోటల్ అధినేతలు పింగిలి సంపత్ రెడ్డి%-%సునీత దంపతులు వ్యవహరించారు. మధ్యాహ్నం అమ్మవారికి శతఘటాభిషేకం జరిపి, సాయంత్రం ఏడు గంటలకు ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో శ్రీ భద్రకాళి%-%భద్రేశ్వరుల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేదమంత్రాల నడుమ, సాంప్రదాయ సంగీతం మధ్య సాగిన ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు ఒక దివ్యానుభూతిని అనుభవించారు. అనంతరం భక్తులందరికీ భగవత్ప్రసాదంగా రుచికరమైన విందు ఏర్పాటు చేయబడింది. కళ్యాణోత్సవానికి ఉపయుధాతలుగా మంచాల శ్రీకాంత్%-%కవిత, మంచాల నవీన్%-%స్వప్న, యాద కిషన్%-%శోభ, రేగురి ఆంజనేయులు%-%సరళ దంపతులు వ్యవహరించగా, ఈ కార్యక్రమం వరంగల్ ప్రముఖ వ్యాపారవేత్తలు ఇరుకుల్ల నాగేశ్వరరావు%-%శ్రీదేవి దంపతుల సౌజన్యంతో నిర్వహించబడింది. దేవీ నవరాత్రుల పది రోజులపాటు అయితా గోపినాథ్ ఆధ్వర్యంలో భక్త సేవా సమితి నిర్వహించిన అన్నదాన కార్యక్రమం, ప్రసాద వితరణ అశేషంగా సాగి భక్తుల ప్రశంసలు అందుకుంది. లక్షలాది భక్తులకు ఆహార వసతి అందిస్తూ సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాయి. ఈ ఉత్సవాల విజయవంతానికి సహకరించిన దాతలు, వాలంటీర్లు, 1986 కిట్స్ రామ్‌టెక్ బ్యాచ్ సభ్యులు, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులకు దేవాలయ చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుక్కూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగుల ఆంజనేయులు, జారతి



వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, మూగ శ్రీనివాసరావు, ఎక్స్ అఫీషియో మెంబర్ పార్నంది నరసింహా మూర్తి, కార్యనిర్వాహణాధికారి రామల సునీత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కళ్యాణోత్సవంతో 2025 సంవత్సరానికి సంబంధించిన శ్రీ భద్రకాళి దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు సాంప్రదాయబద్ధంగా, అత్యంత వైభవంగా ముగిసినట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జాతిపిత మహాత్మా గాంధీ మన దేశానికి స్వాతంత్ర్యం మాత్రమే కాకుండా సత్యం, అహింసా మార్గాలను చూపించిన మహనీయుడు అని ప్రజా ప్రతినిధులు కొనియాడారు. స్వచ్ఛమైన రాజకీయాలు, గ్రామీణాభివృద్ధి, సామాజిక సమానత్వం, సర్వోదయం కోసం గాంధీజీ కృషి చేశారని, ఆయన చూపిన ఆశయాలను సాకారం చేయడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. హన్మకొండ డిసిసి భవన్‌లో జిల్లా అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కూడలి చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు అర్పించి గౌరవం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గాంధీ సాదాసీదా జీవితం గడిపినా ఆయన ఆలోచనలు అసాధారణమని, సత్యం%-%అహింసలే జీవన సారమని ప్రపంచానికి చాటిచెప్పారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలు ఎప్పటికీ నశించవని, స్వాతంత్ర్యం కోసం చేసిన ఆయన త్యాగం వల్లే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. ప్రజలు శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వంతో కలసి ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. యువత గాంధీ తత్వాలను అవలంబించి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గాంధీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వ సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఈ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ఆశయాలను ఆచరణలో పెట్టే ప్రతిజ్ఞ చేయాలని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దసరా ఉత్సవ వేడుకలు ప్రశాంతంగా ముగింపు


**పసర ఎస్ఐ అచ్చ కమలాకర్**

**ప్రసా. (జై భీమ్ న్యూస్)**



గోవిందరావుపేట మండలం లోని అన్ని గ్రామాలలో గురువారం నాడు జరిగిన దసరా ఉత్సవాలు భారీ బందోబస్తు నడుమ జరిగినాయని పసర ఎస్సై అచ్చ కమలాకర్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురువారం దసరా పండుగ రావడం మరియు గురువారం నాడు గాంధీ జయంతి రెండు ఒకేరోజు రావడం వలన గోవింద మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగానే భారీ బందోబస్తు ఏర్పరిచినామని, మద్యం దుకాణాలు మరియు మాంసం దుకాణాలు ముందస్తుగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చి బందు చేపించినామని అన్నారు. దసరా పండుగ నాడు రూల్స్ ఉల్లంఘించి బెల్ట్ షాప్ లు నిర్వహించిన నలుగురిపై కేసులు పెట్టినామని, పసరా లోని రావణాసుర వద దగ్గర తాగి వచ్చిన కొంతమంది ఆకతాయిలు విధుల్లో ఉన్నటువంటి పోలీస్ సిబ్బందికి ఆటంకం కలిగిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించినటువంటి మద్యం మత్తులో ఉన్న ఐదుగురు వ్యక్తుల మీద కేసులు పెట్టామని తెలిపారు. భవిష్యత్తులో ఎవరు కూడా ఇలా గొడవలు చేస్తూ కేసుల పాలు కావద్దని, పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.

## ట్రిప్ ఫిట్నెస్‌లో ఘనంగా దసరా వేడుకలు



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

మహదేవపురా నియోజకవర్గంలోని కోడిగేహళ్లిలోని ట్రిప్ ఫిట్నెస్‌లో విజయదశమి (దసరా) వేడుకల పూజ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రిప్ ఫిట్నెస్ వ్యవస్థాపకుడు మధు మాట్లాడుతూ. చెడుపై మంచి సాధించిన విజయంకు చిహ్నంగా ఈ పర్వదినాన్ని జరుపుకుంటారన్నారు. పురాణాల ప్రకారం మహిషాసురుడు అను రాక్షసుడిని సంహరించి ప్రజలకు సుఖశాంతులు కలగజేసిన దుర్గామాతను పూజిస్తూ ప్రజలందరూ విజయం చిహ్నంగా ఈ విజయదశమి జరుపుకుంటారన్నారు. అంతేగాక విజయదశమినాడు ఏ పని ప్రారంభించిన తప్పక విజయం చేకూరుతుందని అందరి విశ్వాసంగా ఆయన పేర్కొన్నారు. ప్రతి మనిషిలో మంచి చెడు ఉంటాయని, చెడు ప్రలోభాలకు ఎవరు ఆకర్షితులు కాకుండా మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ. జె, బిపుల్, అబ్రా, యోగ మాస్టర్ శంకర్, సంతోష్, సంజీవ్, అపర్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## తాగిన మైకంలో ఇద్దరు యువకులపై దాడి.. మందమర్రిలో కలకలం




**మందమర్రి జై భీమ్ న్యూస్**

మందమర్రి పట్టణంలో నిన్న రాత్రి చిన్నపాటి వివాదం పెద్ద హింసాత్మక ఘటనగా మారింది. పాల చెట్టు ఏరియాలో బైక్, ఆటో మధ్య తలెత్తిన వాగ్వాదం యువకులపై విచక్షణారహిత దాడికి దారి తీసింది. ఈ ఘటనలో పచ్చిక రవితేజ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సంఘటన వివరాలు... రాత్రి 8:30 గంటల సమయంలో విద్యానగర్‌కు చెందిన కొంతమంది యువకులు ఆటోలో వచ్చి యు టర్న్ తీసుకునే క్రమంలో బైక్‌పై వెళ్తున్న రవితేజ, రాకేష్‌లతో మాటల తగువు ఏర్పడింది. తాగిన మైకంలో ఉన్న యువకులు కోపంతో ఇద్దరిపై కర్రలు, రాళ్లతో విచక్షణారహితంగా దాడి చేశారు. రవితేజ తలకు గాయాలవడంతో ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఆరుగురిని నిందితులుగా గుర్తించారు. జిల్లపల్లి ఆకాష్ అలియాస్ బన్నీ (విద్యానగర్), కోట మహేష్ (విద్యానగర్), రెండ్ల శ్రీకాంత్ (విద్యానగర్), దానబోయిన నవీన్ కుమార్ (విద్యానగర్), పులి సతీష్, ఆకాష్ స్నేహితుడు. ఇందులో ప్రధాన నిందితుడు ఆకాష్, అతని స్నేహితుడు పరారీలో ఉన్నారు. మిగతా నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ వెల్లడించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే పీడీ యాక్ట్ కింద కూడా కేసులు నమోదు చేస్తాం అని సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి హెచ్చరించారు.

## కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఐఏఎస్

**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టర్ దివాకర ఐఏఎస్ శుక్రవారం రోజున కుటుంబ సభ్యులతో కలిసి భద్రకాళి అమ్మవారి ఆలయానికి వచ్చి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణంలోకి అడుగుపెట్టగానే వేద మంత్రోచ్చరణల నడుమ అర్చకులు కలెక్టర్ కుటుంబానికి పూర్వక స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కలెక్టర్ జిల్లా ప్రజల శ్రేయస్సు, ఆరోగ్యం, శాంతి, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ప్రార్థించారు. ఆయనతో వచ్చిన కుటుంబ సభ్యులు అమ్మవారి దర్శనాన్ని ఆరాధనగా స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కలెక్టర్ కుటుంబానికి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ పరిసరాల అభివృద్ధి, సౌకర్యాల మెరుగుదలపై కూడా కలెక్టర్ అధికారులు, అర్చకులతో చర్చించినట్లు సమాచారం. కలెక్టర్ దివాకర ఐఏఎస్ కుటుంబ సమేతంగా అమ్మవారి ఆలయ దర్శనం చేసుకోవడం జరిగింది. వారికీ వేద మంత్రోచ్ఛరణలతో ఆలయ అర్చకుల స్వాగతం పలికారు. ప్రజల శ్రేయస్సు, జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు, ఆలయ నిర్వాహకుల నుండి తీర్థప్రసాదం స్వీకరణ, ఆలయ అభివృద్ధి అంశాలపై సమీక్ష. ఈ దర్శన కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మిల్స్ కాలనీ ఎస్సై శ్రీకాంత్‌పై సస్పెన్షన్ వేటు

**పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి మిల్స్ కాలనీ ఎస్సై శ్రీకాంత్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఇటీవల వరంగల్ ఫోర్ట్ రోడ్ బకెట్ బార్‌లో జరిగిన వివాదంలో ఆయన పాత్రపై ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే బార్‌లో చోటుచేసుకున్న ఘటనలో ఎస్సై శ్రీకాంత్, నందు శేఖర్ అనే వ్యక్తితో మాటామాటా పెరగడంతో ఆయనపై అనుచితంగా ప్రవర్తించినట్లు స్థానికులు ఆరోపించారు. ఈ విషయంపై నందు శేఖర్ తన తల్లి మరియమ్మపై జరిగిన వేధింపుల గురించి కూడా ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. కుటుంబ సభ్యుల దుస్థితిని పరిశీలించిన అధికారులు ఎస్సై ప్రవర్తనను అసభ్యంగా పరిగణించి, తక్షణమే సస్పెన్షన్ ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ స్వయంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనతో వరంగల్ పోలీసు వర్గాల్లో కలకలం రేగింది. స్థానిక ప్రజలు కూడా పోలీసులు ప్రజల పట్ల మరింత బాధ్యతగా వ్యవహరించాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

## పెదనాన్న లైంగిక వేధింపులు..యువతి ఆత్మహత్య

**మేడ్చెల్,అక్టోబర్ 3(జై భీమ్ న్యూస్):**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలో పెద్దనాన్న లైంగికంగా వేధించడంతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. కొంపల్లిలోని పోచమ్మగడ్డలో ఓ విద్యార్థిని ఇంటర్ సెకండియర్ చదువుతోంది. సొంత పెద్దనాన్న నుంచి లైంగిక వేధింపులు ఎక్కువ కావడంతో ఆ యువతి సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకుంది. పేట్ బషీరాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా ఆయుధ పూజ





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, ఆయుధ భాండాగారం వద్ద దుర్గామాతతో పాటు ఆయుధాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యాలయ ఆవరణలోని శమీ వృక్షానికి పూజలు చేసి, సిబ్బందికి శమీపత్రాలు అందజేస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ – విజయదశమి అనేది చెడుపై మేలు సాధించిన శక్తిని గుర్తు చేసే పర్వదినం. పోలీసులు సమాజ శాంతి, భద్రత కోసం ఎల్లప్పుడూ ప్రజల పక్కన ఉంటారు. ఆయుధ పూజ మన ధైర్యసాహసాలను మరింత పెంచుతుంది” అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈస్ట్ డీసీపీ అంకిత్ కుమార్, క్రైమ్ డీసీపీ గుణశేఖర్, అదనపు డీసీపీలు రవి సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏఎస్పీ శుభం, ఏసీపీలు నాగయ్య, మధుసూదన్, అనంతయ్య, సురేంద్ర, ఆర్ఐలు స్పర్జన్ రాజ్, శ్రీనివాస్, శ్రీధర్, చంద్రశేఖర్, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీ జయంతి రోజే సీఐ సమక్షంలో జంతుబలి

**విమర్శల వెల్లువ**



**వరంగల్ జిల్లా (నర్సంపేట) జై భీమ్ న్యూస్**

గాంధీ జయంతి రోజున నర్సంపేటలో బహిరంగంగా జరిగిన జంతుబలి వివాదాస్పదమైంది. అహింసకు ప్రతీకమైన రోజే, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి సమక్షంలోనే గొర్రెల బలి జరగడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ప్రజా సంఘాలు, జంతు సంరక్షణ సంస్థలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ %-% జంతు సంరక్షణ చట్టం%-%1960 ప్రకారం ప్రజా ప్రదేశాల్లో అనుమతి లేకుండా జంతుబలి నేరం. సీఐ సమక్షంలో ఈ సంఘటన జరగడం అమానుషం” అని పేర్కొన్నాయి. ఈ ఘటనపై స్థానికులు, సామాజిక సంస్థలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇకపై ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# నర్సంపేట జంతు బలి ఘటనపై కమిషనర్ విచారణకు హామీ




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

గాంధీ జయంతి రోజు నర్సంపేటలో చోటుచేసుకున్న జంతు బలి ఘటనపై జిల్లాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. గురువారం సాయంత్రం వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద స్థానిక సీఐ సమక్షంలోనే గొర్రెల బలి జరిగినట్లు వీడియోలు, ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. ఈ సంఘటనపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ స్పందించారు. సంఘటనపై సమగ్ర విచారణ జరిపి, చట్టాన్ని ఉల్లంఘించినవారిపై చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. “చట్టం అందరికీ సమానమే. నిర్లక్ష్యం చేసిన అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటాం” అని కమిషనర్ తెలిపారు. ఈ ఘటనపై ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గాంధీ జయంతి రోజున %-% అహింసా దినం పాటించాల్సిన వేళ %-% పోలీసు సమక్షంలోనే జంతు బలి జరగడం సిగ్గుచేటు అని మండిపడ్డాయి. కొంతమంది స్థానికులు “చట్టం ప్రజలకేనా, అధికారులకు కాదా?” అని ప్రశ్నించారు. న్యాయ నిపుణులు కూడా స్పందిస్తూ జంతు సంరక్షణ చట్టం ప్రకారం జంతు బలి శిక్షార్హమైన నేరమని, ఇలాంటి సందర్భాల్లో ఆలయ నిర్వాహకులు, సహకరించినవారు, అడ్డుకోని అధికారులు %-% అందరూ బాధ్యులవుతారని పేర్కొన్నారు. రాజకీయ వర్గాలు కూడా ఈ ఘటనపై స్పందించాయి. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని నిలదీయాలని డిమాండ్ చేస్తూ, స్థానిక ఎమ్మెల్యే వివరణ ఇవ్వాలని కోరాయి. ఈ ఘటనతో నర్సంపేట పోలీసుల ప్రతిష్ట దెబ్బతిన్నదని ప్రజల్లో చర్చ జరుగుతోంది. కమిషనర్ హామీ ఇచ్చిన విచారణ నిజంగా చర్యలకు దారితీస్తుందా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# పద్మశాలీ సమాజానికి, చేనేతోద్యమానికి సేవలు చేసిన మహనీయుడు గుంటక నర్సయ్య పంతులు

**తెలంగాణ లోని పలు పట్టణాల్లో సభల ద్వారా పద్మశాలీలను ఐక్యపరిచాడు**

**బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్**

**తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్**

**జనగామ జిల్లా పోపా కార్యనిర్వాహక కార్యదర్శి చిదురాల ఎల్లయ్య**



**జనగాం జిల్లా (పాలకుర్తి) జై భీమ్ న్యూస్**

చేనేత సహకార ఉద్యమాన్ని ప్రారంభించిన గుంటక నర్సయ్య పంతులు 1903 అక్టోబర్ 3న జన్మించాడని, ఆయన పద్మశాలీ సమాజానికి, చేనేతోద్యమానికి, విద్యారంగానికి అపారమైన సేవలు చేసిన మహనీయుడని బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు, గుంటక నర్సయ్య పంతులు 122 వ జయంతి ని పురస్కరించుకుని శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో పద్మశాలి కుల సంఘం నాయకులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, జనగామ జిల్లా పోపా కార్యనిర్వాహక కార్యదర్శి చిదురాల ఎల్లయ్య లతో కలిసి మేడారపు సుధాకర్ మాట్లాడారు, నైజాం రాష్ట్ర పద్మశాలి కష్ట నివారణ సంఘం ద్వారా వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా ఉద్యమం నడిపిన వ్యక్తి గుంటక నర్సయ్య పంతులు అని, భృగ్వాధుల ప్రభావం అనే గ్రంథం రచించి, పద్మశాలీల సిసలైన చరిత్రను ప్రతీ ఒక్కరికీ పరిచయం చేసిన మహనీయుడని కొనియాడారు, బొంబాయి, సోలాపూర్, అహ్మద్‌నగర్, సూరత్ లాంటి మహానగరాలలో స్థిరపడిన తెలుగు వారి కోసం అక్కడి ప్రభుత్వాలతో చర్చించి తెలుగు పాఠశాలలు ఏర్పాటు చేయించారని, యువక కిషోరమణి, చేనేతోద్యమ పితామహ బిరుదులు ఆయన కృషికి లభించిన గుర్తింపులని అన్నారు, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా సేవలందించారని, నైజాం రాష్ట్ర పద్మశాలి యువజన సంఘంను స్థాపించి, యువతను ఏకం చేశారు, వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఏర్పాటులో కీలకంగా ఉండి, ఆ ట్రస్టుకు అధ్యక్షుడిగా సేవలు అందించారని కొనియాడారు, 1946లో హైదరాబాదు నారాయణగూడ పద్మశాలి భవన్ కొనుగోలు సమయంలో కీలక పాత్ర పోషిస్తూ, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటంలో వెన్నుదన్నుగా నిలిచిన వ్యక్తి అని అన్నారు, ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, తెలంగాణ చేనేత ఐక్య వేదిక పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వర్లు, చిలుకమారి ఉప్పలయ్య, ఎనగందుల శ్రీనివాస్, చిలుకమారి వరప్రసాద్, మార్గం సతీష్, చిలుకమారి శ్రీధర్, వల్లాల గౌరయ్య, చిదురాల దేవేందర్, చిలుకమారి ఆంజనేయులు, వసంత్, శివసాయి లు తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. హసన్ పర్తి మండలం జయగిరి గ్రామం, వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెర్కెడు గ్రామాల్లో ఆయన ఇంటి ఇంటికీ తిరిగి ప్రజలకు కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ – మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 22 నెలల పాలనలో ఇచ్చిన హామీలను ఒక్కటిని కూడా నెరవేర్చలేదు. రైతులకు, పేదలకు, యువతకు, మహిళలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ మాయమయ్యాయి. రాబోయే ఎన్నికల్లో ఓటు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు ఈ బాకీ కార్డులు చూపించి ‘ఇవ్వాలని చెప్పిన హామీలు ఏమయ్యాయి?’ అని నిలదీయండి అని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజలు ఎర్రబెల్లి పిలుపుకు విశేషంగా స్పందించి బాకీ కార్డులు స్వీకరించారు. కాంగ్రెస్ మాటల హామీలు %-% వాస్తవంలో మోసాలు అంటూ స్థానికులు తీవ్రంగా విమర్శించారు.

# కాకతీయ విశ్వవిద్యాలయంలో గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు

**హన్మకొండ జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ నేటి తరం కోసం మహాత్మా గాంధీ చూపిన మార్గం అనుసరణీయమని అన్నారు. అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా విశ్వవిద్యాలయ పరిపాలనా భవనంలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గాంధీ చిత్రపటానికి పుష్పమాలలు అర్పించి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ శాంతికాముక దేశం భారత్. హింస ద్వారా ఏదీ సాధించలేం. అహింసే సర్వదా శ్రేయస్కరం. గాంధీ సిద్ధాంతాలు ఈనాడు ప్రపంచానికీ అవసరం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిని కూడా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి కూడా పుష్పమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అభివృద్ధి అధికారి ఆచార్య వాసుదేవ రెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పి. శ్రీనివాస్, వసతి గృహ సంచాలకులు డాక్టర్ ఎల్. పి. రాజ్‌కుమార్, గణితశాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు ఆచార్య పి. మల్లారెడ్డి, ఆచార్య బి. వెంకట్రాం రెడ్డి, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ కోల శంకర్ పాల్గొన్నారు. ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల కార్యక్రమానికి సమన్వయకులుగా వ్యవహరించారు.



# విండోస్ 10కు కాలం చెల్లినట్లే

**14 నుంచి అందుబాటులోకి విండోస్ 11 వర్షన్**

**కొనసాగించాలనుకునే వారికి సెక్యూరిటీ కోడ్ ఉండదని హెచ్చరిక**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 3(జై భీమ్ న్యూస్):**

కంప్యూటర్‌లో విండోస్ 10 వాడుతున్న వారికి ఇదో హెచ్చరిక. విండోస్ 10 వాడుతున్న వారికి త్వరలో మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేయనుంది. అక్టోబర్ 14 నుంచి ఎలాంటి సెక్యూరిటీ అప్‌డేట్స్ విడుదల చేయబోమని స్పష్టంచేసింది. ఒకవేళ ఇప్పటికీ ఈ ఆపరేటింగ్ సిస్టమ్‌నే వాడుతుంటే 11కు అప్‌డేట్ అవ్వాల్సిందే. విండోస్ 10కు సపోర్ట్ నిలిపివేయనున్నట్లు దాదాపు రెండేళ్ల క్రితమే మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఆ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. విండోస్ 10కు మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేసినా ఎప్పటిలానే ఓఎస్ పని చేస్తుందని మైక్రోసాఫ్ ప్రతినిధి తెలిపారు. అయితే, సెక్యూరిటీ అప్‌డేట్స్ మాత్రం రావని స్పష్టంచేశారు. దీనివల్ల భద్రతా పరమైన రిస్కులు, మాల్‌వేర్, కంపాటబిలిటీ వంటి సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో బ్రౌజింగ్ చేసే వారికి రిస్క్ పొంచి ఉంటుందని పేర్కొన్నారు. అయితే, సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ అప్‌డేట్స్ మాత్రం 2028 అక్టోబర్ వరకు కొనసాగుతాయని మైక్రోసాఫ్ట్ స్పష్టంచేసింది. ఇది ప్రాథమిక స్థాయిలో భద్రతను మాత్రమే అందించగలదు. అలాగే, ఆపరేటింగ్ సిస్టమ్ సెక్యూరిటీ అప్‌డేట్స్‌తో పోలిస్తే యాంటీ వైరస్‌లు ఇచ్చే భద్రత అంతంతమాత్రమేనని పేర్కొంది. ఒకవేళ పూర్తి స్థాయిలో భద్రత కోరుకునేవారైతే ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్‌ను ఎంపిక చేసుకోవచ్చని మైక్రోసాఫ్ట్ సూచించింది. దీనికి కొంతమొత్తం చెల్లించాల్సి ఉంటుంది. అక్టోబర్ 15 నుంచి డివైజ్ సెట్టింగ్స్‌లో సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్‌ను అందుబాటులో ఉంటుంది. మైక్రోసాఫ్ట్ విండోస్ 10ను లక్షలాది మంది వినియోగిస్తున్నారు. వారంతా 11కు అప్‌గ్రేడ్ అయ్యేలా చూడాలన్నది మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. అందుకే విండోస్ 11కు అప్‌గ్రేడ్ అవ్వకపోతే సెక్యూరిటీ అప్‌డేట్స్ నిలిపివేస్తామంటోంది. ఏదైనా కారణం చేత విండోస్ 10లోనే కొనసాగాల్సి వస్తే.. డబ్బులు పెట్టి ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్ కింద సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు ఈ ఈఎస్‌యూ ప్రోగ్రామ్‌లో కేవలం సెక్యూరిటీ అప్‌డేట్స్ మాత్రమే లభిస్తాయి. కొత్త ఫీచర్లు గానీ, డిజైన్ మార్పిడి రిక్వెస్టులు గానీ, నాన్ సెక్యూరిటీ రిక్వెస్టులు గానీ అందించదు.

## బ్రహ్మోస్ ను మించి ధ్వని క్షిపణి

**తయారీకి డిఆర్‌డిఎ రంగం సిద్ధం**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 3(జై భీమ్ న్యూస్):**

బ్రహ్మోస్ ను మించి ధ్వని క్షిపణి తయారీకి డిఆర్‌డిఎ రంగం సిద్ధం అవుతున్నట్లు సమాచారం. రక్షణ రంగంలో స్వయంసమృద్ధి సాధిస్తున్న భారత్.. మరింతగా అభివృద్ధిపై దృష్టి సారించింది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్ తరవాత తమ దృష్టిని పెంచింది. స్వదేశీ అధునాతన ఆయుధాల ఉత్పత్తికి పెద్దపీట వేస్తోంది. అధునాతన క్షిపణి వ్యవస్థలు, ఫైటర్ జెట్లు, డ్రోన్ల ప్రాజెక్టులపై దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలో హైపర్‌సోనిక్ క్షిపణి ప్రయోగాలను ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికల్ 'ధ్వని' పరీక్షలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని డీఆర్‌డీఓ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో దడ పుట్టించిన బ్రహ్మోస్ కంటే ఈ క్షిపణులు భీకరంగా పనిచేస్తాయని అంచనా. అత్యంత వేగంగా ప్రయాణిస్తూ సుదూర లక్ష్యాలను నిమిషాల్లో ఛేదించగల సామర్థ్యం హెచ్‌జీవీల సొంతం. శబ్ద వేగానికి ఐదారు రెట్ల కంటే అధిక వేగంతో ఈ క్షిపణులు ప్రయాణించగలవు. డీఆర్‌డీఓ సిద్ధం చేస్తోన్న హెచ్‌జీవీ (ఆరలజీనితి) సుమారు గంటకు 7వేలకుపైగా కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లేలా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. 1500 నుంచి 2వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగలదని అంచనా. వేగంతో పాటు దిశను మార్చుకునే సామర్థ్యం ఉండడంతో శత్రుదేశాల గగనతల రక్షణ వ్యవస్థలకు స్పందించే సమయం కూడా ఇవ్వదని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. హైపర్‌సోనిక్ క్రూజ్ క్షిపణులకు భిన్నంగా ఈ నూతన గ్లైడ్ వెహికల్ ఉంటుంది. రాకెట్ సాయంతో అత్యంత ఎత్తుకు వెళ్లి.. అక్కడ నుంచి విడిపోయి హైపర్‌సోనిక్ వేగంతో లక్ష్యంవైపు దూసుకెళ్తుంది. శత్రువుల గగనతల నిరోధక వ్యవస్థలకు చిక్కకుండా లక్ష్యాలను ఛేదించే సామర్థ్యమున్న ఈ హెచ్‌జీవీ పరీక్షలను డీఆర్‌డీఓ ముమ్మరం చేసింది. ఇప్పటికే ఎయిర్‌ఫ్రేమ్ ఏరోడైనమిక్స్, థర్మల్ మేనేజిమెంట్, స్క్రామ్‌జెట్ ఇంజిన్ పనితీరు, గైడెన్స్ వ్యవస్థకు సంబంధించి క్షేత్రస్థాయి, వైమానిక పరీక్షలు చేసింది. ఈ ఏడాది చివరి నాటికి 'ధ్వని' పూర్తి స్థాయి పరీక్షలు జరిపేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## ఐసన్ హోవర్ కత్తిపై ట్రంప్ కన్ను

**మ్యూజియం నిబంధనలకు విరుద్ధంగా ఇవ్వాలని ఆదేశం**

**ఇవ్వనని మొండికేసిన ఉద్యోగికి వేధింపులు**

**వాషింగ్టన్,అక్టోబర్ 3(జై భీమ్ న్యూస్):**

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహానికి గురయితే అంతే సంగతులు అన్నది నిరూపిస్తున్నారు. తాజాగా ఓ మ్యూజియం ఉద్యోగిపై వేటు వేశారు. ఆయన కన్ను ఓ మ్యూజియంలోని పురాతన కత్తిపై పడింది. దానిని ఐరోపాలోని ఓ రాజుకు బహూకరించాలనుకొని.. కత్తి పంపించమని ఆ మ్యూజియంకు కబురుపెట్టారు. ఆ మ్యూజియం నిర్వాహకుడు అది అమెరికా చారిత్రక సంపద అని, తాను ఇవ్వనని తేల్చిచెప్పాడు. అంతే.. ఉద్యోగంలో ఉంటావా.. పీకిపారేయాలా అని ట్రంప్ కార్యవర్గం నుంచి ఫోనొచ్చింది. అయినా సరే నిర్వాహకుడు ఆ కత్తి కోసం తన ఉద్యోగాన్నే వదులు కొన్నాడు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెల బ్రిటన్ పర్యటనకు వెళ్లారు. ఈసందర్భంగా అక్కడి రాజు చార్లెస్‌కు బహూకరించేందుకు ప్రెసిడెంట్ డ్వైట్ డి ఐసన్‌హోవర్ లైబ్రరీ అండ్ మ్యూజియంలో పురాత ఖడ్గాల కలెక్షన్ నుంచి ఒక దానిని రాజుకు ఇవ్వాలని భావించారు. దీంతో విదేశాంగశాఖ రంగంలోకి దిగి ఆ కత్తిని అప్పగించాలని కోరింది. వాస్తవానికి ఆయన కోరిన ఖడ్గం ఐసన్‌హోవర్‌కు 1947లో బహుమతిగా లభించింది. అప్పట్లో ఆయన అమెరికాకు చీఫ్ ఆఫ్ ది ఆర్మీగా పనిచేసేవారు. అప్పటి హాలెండ్ రాణి విల్‌హెల్మిన దానిని బహూకరించారు. దీంతో ఆ ఖడ్గాన్ని ట్రంప్‌నకు అప్పగించేందుకు లైబ్రరీ నిరాకరించింది. అది అమెరికా ప్రజల ఆస్తి అని తేల్చిచెప్పింది. దీంతో చేసేదిలేక.. మెలానియా ట్రంప్ అలాంటి ఖడ్గం నమూనాను బ్రిటన్ రాజు చార్లెస్ కు బహూకరించారు. ఆ పర్యటనను ముగించి తిరిగివచ్చాక సదరు లైబ్రరీ డైరెక్టర్ టోడ్డ్ ఆరింగ్టన్‌కు వేధింపులు మొదలయ్యాయి. ట్రంప్ కార్యవర్గానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసినట్లు ఆయనపై ఆరోపణలు చెలరేగాయి. దీనిని ఆరింగ్టన్ ఖండించారు. తాను తప్పుగా ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. అయితే ఇటీవల ఆయనకు ఉన్నతాధికారులు ఫోన్ చేసి రాజీనామా చేయాలని లేకపోతే తొలగిస్తామని తేల్చిచెప్పారు. దీంతో ఆరింగ్టన్ రాజీనామా చేశారు. తనకు చరిత్ర, ఉద్యోగం అంటే చాలా ఇష్టమని ఆయన వాపోయారు. ఐసన్‌హోవర్ రెండో ప్రపంచ యుద్ధ సమయంలో మిత్ర సేనలకు ఐరోపాలో సుప్రీం కమాండర్‌గా వ్యవహరించారు. 1953 నుంచి 1961 వరకు అమెరికా అధ్యక్షుడిగా పనిచేశారు.

# కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సిఎం రేవంత్





**స్వాగతం పలికిన నేతలు...జమ్మి పూజలో పాల్గొన్న సిఎం**

**నాగర్ కర్నూల్,అక్టోబర్ 3(జై భీమ్ న్యూస్):**

దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డపల్లికి హెలికాప్టర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికి.. ఆయనపై పూల వర్షం కురిపించారు. అనంతరం ఆ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత తన నివాసానికి రేవంత్ రెడ్డి చేరుకున్నారు. సాయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు స్వగ్రామంలో దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని సమాచారం అందడంతో .. ఆ పరిసర గ్రామాల ప్రజలంతా కొండారెడ్డిప్లలెకు భారీగా తరలివచ్చారు. దీంతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కొండారెడ్డిప్లలెలో భారీగా పోలీసులు మోహరించారు. దసరా వేడుకల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి జమ్మి పూజ కార్యక్రమంలో సిఎం రేవంత్ పాల్గొన్నారు. కొండారెడ్డిపల్లిలో కుటుంబసభ్యులతో కలిసి కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం. ÷రిళిట మైసమ్మ అమ్మవారి దర్శనం అనంతరం దసరా వేడుకల్లో భాగంగా జమ్మిచెట్టు పూజా కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పాల్గొన్నారు.



# ఇక వెంటనే చెక్ క్లీయరెన్స్

**ఆర్‌బిఐ సూచనలతో బ్యాంకుల అమలు**

**నేటి నుంచే అమల్లోకి కొత్త విధానం**

**ముంబై,అక్టోబర్ 3(జై భీమ్ న్యూస్):**

చెక్కు వినియోగదారుకలు ఆర్‌బిఐ శుభవార్త చెప్పింది. సాంకేతికత అందుబాటులోకి వచ్చాక బ్యాంకింగ్ వ్యవస్థలో ఎన్నో మార్పులొచ్చాయి. ఈ క్రమంలో చెక్‌ల క్లీయరెన్స్‌ను కూడా గంటల్లో పరిష్కరించే వ్యవస్థ ఆందుబాటులోకి వచ్చింది. శనివారం నుంచి ఇక చెక్ క్లీయరెన్సులు వెంటలనే అమలవుతాయి. ఏదైనా చెక్కు క్లియర్ అవ్వాలంటే ప్రస్తుతం రెండ్రోజుల సమయం పడుతోంది. ఇకపై ఈ సమయం గణనీయంగా తగ్గనుంది. అక్టోబర్ 4 నుంచి కొన్ని గంటల్లోనే చెక్కు క్లియర్ కానుంది. ఆర్‌బీఐ ఆదేశాల మేరకు బ్యాంకులు శనివారం నుంచి దీన్ని అమలు చేయనున్నాయి. చెక్కులు క్లియర్ చేయడానికి అయ్యే సమయాన్ని గంటల వ్యవధిలోకి తగ్గించేందుకు ఆర్‌బీఐ కంటిన్యూస్ క్లియరింగ్ వ్యవస్థను తీసుకొచ్చింది. దీంతో చెక్కు సమర్పించిన గంటల వ్యవధిలోనే క్లియర్ అవుతుంది. ఈ విధానంలో వ్యాపార వేళల్లో చెక్కుల స్కానింగ్, సమర్పణ, క్లియరింగ్ అనేవి నిరంతరాయంగా సాగుతాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు చెక్కులు సమర్పించవచ్చు. సాయంత్రం 7 గంటల్లోపు క్లియర్ అవుతాయి. అంటే చెక్కు ఉదయం డిపాజిట్ చేస్తే అదే రోజు సాయంత్రానికల్లా నగదు మీ బ్యాంకు ఖాతాలో జమ అయిపోతుంది. సంబంధిత చెక్కును ఆమోదించడమో, తిరస్కరించడమో ఏదైనా సరే సాయంత్రం ఏడుకల్లా జరిగిపోవాలని బ్యాంకులను ఆర్‌బీఐ ఆదేశించింది. మొత్తం రెండు దశల్లో ఈ వ్యవస్థ అందుబాటులోకి రానుంది. ఫేజ్-1లో భాగంగా సాయంత్రం 7 గంటల్లోపు గడువు నిర్దేశిరచగా.. ఫేజ్-2లో కేవలం మూడు గంటల్లోనే చెక్కు క్లియర్ చేయాల్సి ఉంటుంది. 2026 జనవరి 3 నుంచి రెండో దశ ప్రారంభమవుతుంది. అంటే బ్యాంకు పనివేళల్లో ఎప్పుడు చెక్కు సమర్పించినా మూడు గంటల వ్యవధిలోనే బ్యాంకు ఖాతాలో నగదు జమవుతుంది. అంటే ఉదయం 10 గంటలకు చెక్కు సమర్పిస్తే మధ్యాహ్నం ఒంటిగంటకల్లా దాన్ని బ్యాంకులు క్లియర్ చేయాల్సి ఉంటుందన్నమాట. దీనికోసం మునుపటిలా రోజులతరబడి వేచి చూడాల్సిన అవసరం తప్పుతుంది.

## పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

**ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా**

**కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 3(జై భీమ్ న్యూస్):**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా మనకు ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని నిర్మల అన్నారు. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు. ఇందుకు అనేక విధాలుగా కసరత్తు చేసిందన్నారు. భారత్ ఆర్థిక పురోగతి కారణంగానే గట్టిగా నిలబడగలుగుతోందన్నారు.

## దామోదర్ రెడ్డికి సిఎం రేవంత్ నివాళి

**కాంగ్రెస్ పెద్ద నాయకుడిని కోల్పోయిందని వెల్లడి**

**హైదరాబాద్,అక్టోబర్ 3(జై భీమ్ న్యూస్):**

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. హైదారాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దామోదర్‌రెడ్డి బుధవారం రాత్రి మృతిచెందారు. ప్రజల సందర్శనార్థం ఇవాళ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు.దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి తదితరులు ఉన్నారు. దామోదర్ రెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టామని, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని కోదండరెడ్డి కొనియాడారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని... కోలుకుని తిరిగి పార్టీలో ఉంటారని తాము భావించామన్నారు. ఆయన మృతి ఉమ్మడి నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా, లింగాల గ్రామంలో జన్మించిన దామోదర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో నల్గొండ జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం నుంచి నాలుగు పర్యాయాలు ఎంఎల్‌ఏగా ఎన్నికయ్యారు. సూర్యాపేట నుంచి ఒక పర్యాయం ఎంఎల్‌ఏగా విజయం సాధించారు. 2023 చివరలో జరిగిన ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. దామోదర్‌రెడ్డిని ఆయన అభిమానులు 'టైగర్' అని ముద్దుగా పిలుచు కుంటారు. ఆయన అంత్యక్రియలు తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. దామోదర్ రెడ్డి పార్థివదేహాన్ని కడసారి సందర్శించేందుకు సూర్యాపేటలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేస్తున్నారు. దామోదర్ రెడ్డి మరణం పట్ల సిఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.

## కారేపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్‌కు రాజీనామా

**ఖమ్మం,అక్టోబర్ 3(జై భీమ్ న్యూస్):**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ పరిధిలోని సింగరేణి(కారేపల్లి)మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కారేపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ అదెర్ల స్రవంతి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్టు ప్రకటించారు. మండల కేంద్రంలోని నివాసంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో వర్గవిభేదాలు,ఆధిపత్య పోరు,స్థానిక నాయకత్వ సమన్వయ లోపం కారణమన్నారు. అలాగే పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానం లేకపోవడం,రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరులలో తాను ఒకదానినని కాబట్టి తనకు సరైన గుర్తింపు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో ఇమడలేక పోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్లపాటు బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సింగరేణి మండలంలో మేజర్ గ్రామపంచాయతీ ఐన కారేపల్లి సర్పంచ్ గా పంచాయతీ అభివృద్ధికి నా వంతు కృషి చేశానన్నారు. ముఖ్యంగా మండల కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాల వల్లే తాను పార్టీ మారుతున్నట్టు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏ పార్టీలో చేరేది మరి కొద్ది రోజుల్లో చెప్తానని వెల్లడించారు.

## సిద్దిపేట మట్టిలోనే సేవాగుణం

**అమర్‌నాథ్ సేవా సమితి భవనం భూమి పూజలో హరీష్ రావు**

**సిద్దిపేట,అక్టోబర్ 3(జై భీమ్ న్యూస్):**

సిద్దిపేట అంటే సేవకు పెట్టింది పేరని, సిద్దిపేట నుంచి ప్రారంభమైన అన్నదానం ఎల్లలు దాటి అమర్‌నాథ్ అయోధ్య వరకు సాగుతుందంటే సిద్దిపేట మట్టి మహిమ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని కరీంనగర్ రోడ్డు అయ్యప్ప దేవాలయ సమీపంలో నిర్మించ తలపెట్టిన అమర్‌నాథ్ సేవా సమితి భవనం భూమి పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ అమర్ నాథ్ సేవా సమితి సర్వజన హితం అని, సిద్దిపేటలో ఆరంభించిన ఈ కార్యక్రమం ఎల్లలు దాటి విశ్వ వ్యాప్తమైందన్నారు. అమర్ నాథ్ సేవా సమితి స్ఫూర్తితో కేదార్ నాథ్, అయోధ్య వరకు సిద్దిపేట అన్నం భక్తులకు అందుతుందడటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సిద్దిపేట అంటే సేవకు సామాజిక, ధార్మిక ఆధ్యాత్మికతకు నిలయంగా మారిందన్నారు. తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.




# రాజుగారి గది 4 శ్రీచక్రం

**ఆరేళ్ల గ్యాప్ తరవాత ఓంకార్ ప్రకటన**

తెలుగు ప్రేక్షకుల్ని భయపెట్టిన హారర్ ఫ్రాంచైజీ 'రాజు గారి గది' ఇప్పుడు మళ్లీ మెరుపులు మెరిపించేందుకు సిద్ధమవుతోంది. యాంకర్-డైరెక్టర్ ఓంకార్ ఆరేళ్ల గ్యాప్ తర్వాత ఈ సిరీస్‌లో నాలుగో భాగాన్ని ప్రకటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రం పేరు రాజు గారి గది 4: శ్రీచక్రం. తాజాగా విడుదలైన ఫస్ట్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో కాళికా మాత ఉగ్రరూపంలో దర్శనం ఇవ్వగా, ఎర్రచీరలో ఉన్న ఓ మహిళ దేవీ వైపు నడుచుకుంటూ వెళ్తుండటం హారర్, మిస్టికల్ ఎలిమెంట్స్‌ను సూచిస్తోంది. పోస్టర్‌కు జత చేసిన ట్యాగ్ లైన్ ఆసక్తి రేపుతుంది. ఈసారి కథా నేపథ్యం పూర్తిగా భక్తి, భయాల మిశ్రమంగా ఉండనుంది. 'కాళికాపురం' అనే ఊరిలోని కాళికా మాత ఆలయం, శ్రీచక్రం మహిమ, భక్తి వల్ల మేల్కొనే అమ్మవారు వంటి అంశాలతో హారర్, థ్రిల్లర్, కామెడీని మిక్స్ చేస్తూ ఓ కొత్త డైవైన్ యూనివర్స్‌ను నిర్మించనున్నట్టు చిత్రబృందం వెల్లడించింది. రాజు గారి గది హిట్ కావడంతో దానికి సీక్వెల్స్ చేస్తూ వస్తున్నారు ఓంకార్. ఇప్పటికే రాజు గారి గది2, రాజు గారి గది3 చిత్రాలు హిట్ కావడంతో రాజు గారి గది4 కు శ్రీకారం చుట్టారు. 'రాజు గారి గది 4: శ్రీచక్రం' సినిమా 2026 దసరా సందర్భంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రారంభ దశలో ఉన్న స్క్రిప్ట్ వర్క్ పూర్తయిన తర్వాత షూటింగ్ మొదలవుతుంది. 2015లో వచ్చిన 'రాజు గారి గది' బాక్సాఫీస్ దగ్గర విజయాన్ని నమోదు చేయగా, 2017లో 'రాజు గారి గది 2', 2019లో 'రాజు గారి గది 3' ప్రేక్షకులను అంతగా అలరించకలేకపోయాయి. అందుకే ఓంకార్ గ్యాప్ తీసుకుని మళ్లీ ఈ కొత్త కాన్సెప్ట్‌తో తిరిగి వస్తున్నారు. భక్తి, హారర్, థ్రిల్లర్ మేళవింపుతో 'శ్రీచక్రం' కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుంది. క్యాస్టింగ్‌కి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.




# జాతీయ అవార్డులపై విమర్శలు సరికాదు: రాణిముఖర్జీ

ఇటీవల మొదటిసారి నేషనల్ అవార్డును అందుకున్న బాలీవుడ్ నటి రాణీ ముఖర్జీ ,జాతీయ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందని చెప్పారు. ఆ పురస్కారాలు ప్రకటించినప్పుడు కొన్నిసార్లు వచ్చే విమర్శలపై స్పందించారు. అవార్డులు ప్రకటించినప్పుడు ఎవరైనా ప్రశ్నిస్తే వాటి విలువ తగ్గిపోతుందన్నారు. 'దేశవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకోవడం ఆనందంగా ఉంది. మనకు నేషనల్ అవార్డు ప్రకటించినప్పుడు ప్రేక్షకులు కూడా మనం దానికి అర్హులమని భావిస్తే వచ్చే సంతోషం మాటల్లో చెప్పలేం. అలా కాకుండా 'ఆమె నటనకు పురస్కారం వచ్చిందా?. ఆమె కంటే గొప్పవారు చాలామంది ఉన్నారు' అని కామెంట్స్ వినిపించాయంటే దాన్ని అందుకున్నప్పటికీ విలువ ఉండదు. తాజాగా నాకు జాతీయ పురస్కారం వచ్చినప్పుడు అందరూ అంగీకరించారు. వారి అంగీకారం నాకు అవార్డు కంటే గొప్పగా అనిపించింది. నటీనటులకు చిన్న పురస్కారం కూడా ముఖ్యమే. ప్రేక్షకులను అలరించడమే మా ప్రధాన ఉద్దేశం. మాకు గౌరవం, గుర్తింపు వచ్చాయంటే అభిమానులు కూడా ఆనందిస్తారు' అని రాణి చెప్పారు. 2023లో విడుదలైన 'మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే' సినిమాకు గాను రాణీ ముఖర్జీ ఉత్తమ నటిగా జాతీయ అవార్డును సొంతం చేసుకున్నారు.




# కాంతారా చాప్టర్-1 కు అభినందనల వెల్లువ

**వీర లెవల్లో ఉందంటూ నటుల కితాబు**

దసరా పండుగ కానుకగా అక్టోబర్ 2న గ్రాండ్‌గా విడుదలైన 'కాంతార: ఛాప్టర్ 1' సినిమా ప్రేక్షకుల నుంచి విశేష స్పందన పొందుతోంది. రిషబ్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పాన్-ఇండియా ఫాంటసీ డ్రామా మరోసారి దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. భక్తి, మానవత్వం, పరబ్రహ్మ భావనల మేళవింపుతో వచ్చిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులు మాత్రమే కాకుండా ఇండస్ట్రీ ప్రముఖులు కూడా అభినందిస్తున్నారు. ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్ సినిమా బాగుందని ట్వీట్ చేయగా, తాజాగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మరియు అర్జున్ రెడ్డి ఫేమ్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కూడా సినిమా గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మాట్ఆడుతూ...కాంతార: ఛాప్టర్ 1 నిజమైన మాస్టర్ పీస్ అంటూ సినిమా గురించి ప్రశంసలు కురిపించారు. ఇండియన్ సినిమా చరిత్రలో ఇలాంటి సినిమాను ఎప్పుడూ చూడలేదు. ఇది ఓ సినిమాటిక్ ప్రభంజనం. భక్తి ఎలా ఉంటుందో రిషబ్ అద్భుతంగా చూపించారు. ఇది ఆయన ఒంటి చేత్తో తీసిన సినిమానే కాదు, ఒక ఆధ్యాత్మిక ప్రయాణం. సినిమా బీజీఎమ్‌ను ఎంతగా పొగడినా తక్కువే, అంటూ పేర్కొన్నారు. అలాగే, ప్రభాస్ తన సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ.. కాంతార: ఛాప్టర్ 1 అనేది ఒక బ్రిలియంట్ మూవీ. ఇది ఈ ఏడాది బి÷-గగెస్ట్ హిట్ గా నిలుస్తుంది. ఈ సినిమాకు అసలు శక్తి అంటే రిషబ్ శెట్టి నటన. ఆయన నటనలో కనిపించిన భక్తి, శక్తి అసాధారణం. అలాగే నిర్మాత విజయ్ కిరగండూర్ అద్భుతంగా సినిమాను రూపొందించారు. చిత్ర యూనిట్‌కు నా హృదయ పూర్వక అభినందనలు అని పేర్కొన్నారు. సినిమా విడుదలైన రోజే జూనియర్ ఎన్టీఆర్ సినిమా చూసి స్పందించగా, ఇది కచ్చితంగా మరో స్థాయిలో తీసుకెళ్లే సినిమా. రిషబ్ శెట్టికి ప్రత్యేక శుభాకాంక్షలు, అంటూ ట్వీట్ చేశారు. కేవలం ప్రేక్షకుల నుంచి మాత్రమే కాకుండా విమర్శకుల నుంచి కూడా ఈ చిత్రానికి హై రేటింగ్స్ వస్తున్నాయి. డివోషనల్ స్జబెక్ట్‌ను కళాత్మకంగా, కమర్షియల్ గా చూపించి ప్రేక్షకులను ఆలోచింపజేసేలా తీర్చిదిద్దిన విధానం ప్రశంసలందుకుంటోంది. రిషబ్ శెట్టి మరోసారి తన కంటెంట్ ఎంపికలో ఎంత విలక్షణంగా ఆలోచిస్తాడో నిరూపించుకున్నాడు. 'కాంతార: ఛాప్టర్ 1'కు మద్దతుగా స్టార్ హీరోలు స్పందించడం, సినిమా విజయం పట్ల గర్వంగా ఫీలవడం ఫ్యాన్స్‌కు సైతం ఆనందాన్ని కలిగిస్తోంది.

# ఆనాడు ఒక్క షో ప్రదర్శన కోసం కష్టపడ్డా

**కాంతారా విజయం మర్చిపోలేనిదన్న రిషబ్ శెట్టి**

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్ 1' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో ఆయన గత రోజులను గుర్తుచేసుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు. 2016లో తన సినిమాను ఒక్క షో ప్రదర్శించడం కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పారు. ఈరోజు తనకు దక్కుతున్న గౌరవం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. 2016లో నా చిత్రం సాయంకాలం షో ప్రదర్శించడం కోసం పడిన కష్టం నుంచి 2025లో 5000కు పైగా థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించే వరకూ ఇదీ.. దర్శకుడిగా నా జర్నీ. ఈ సినీ ప్రయాణం దేవుడి దయతో పాటు మీ ప్రేమాభిమానాలను ఎప్పటికీ మర్చిపోలేను. మీ ఆదరణతోనే ఈ విజయం సాధ్యమైంది. నన్ను ఆదరించిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతల అంటూ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 2012లో 'తుగ్లక్' అనే సినిమాతో తన కెరీర్ ప్రారంభించిన రిషబ్ శెట్టి నటుడిగా, దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. మొదటిసారి 2016లో 'రిక్కీ' అనే సినిమాకు దర్శకత్వం వహించారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన ఆ సినిమా పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. 2022లో ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార'కు జాతీయస్థాయిలో గొప్ప గుర్తింపు వచ్చింది. చిన్న సినిమాగా విడుదలై బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకొని అవార్డులు తెచ్చింది. ఇప్పుడు దీని ప్రీక్వెల్‌గా వచ్చిన 'కాంతార చాప్టర్ 1'కూడా అదేస్థాయిలో ఆదరణ సొంతం చేసుకుంటోన్న విషయం తెలిసిందే.

